

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
15-6-2024
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు



ఉత్తర్వులు జారీచేసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

-సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగిన శ్రీనివాస్ -రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

ఆయన సౌమ్యుడు.. టీడీపీతోనే ఆయన కుటుంబం.. పార్టీ కోసం ప్రాణం పెట్టే స్వభావం కలిగిన కుటుంబం. అటువంటి కుటుంబం పెద్ద మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం తనయుడు పల్లా శ్రీనివాస్ పేరు రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన తరువాత పల్లా శ్రీనివాస్ ఎవరు? అనేది వినిపించేది. ఎందుకు వినిపించిందంటే? రాష్ట్ర వ్యాప్తంగా వున్న 175 నియోజకవర్గాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేల కంటే అత్యధిక మేజార్టీ రావడంతో... ఆయన పోటీచేసిన గాజువాక నియోజకవర్గంతో పాటు పల్లా శ్రీనివాసరావు కూడా సంచలనంగా మారారు. ఒక విధంగా చెప్పాలంటే... చంద్రబాబు క్యాబినెట్‌లో బెర్తును ఖాయం చేయాల్సివున్నా.. సామాజిక సమీకరణాలు నేపథ్యంలో పల్లాకు బెర్తు ఖాయం కాలేదు. ఈ నేపథ్యంలో.. పల్లాకు సముచిత స్థానం కల్పించాలని యోచించిన చంద్రబాబు... ఏకంగా టీడీపీకి రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం చేసేశారు. రాష్ట్ర టీడీపీకి అధ్యక్షులుగా నియామకమైన పల్లా శ్రీనివాసరావు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక అసెంబ్లీ స్థానం నుంచి తిరుగులేని విజయాన్ని అందుకున్నాడు. ఈ ఎన్నికల్లో గాజువాక నుంచి 95 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై విజయం సాధించారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఏకంగా ఏపీ టీడీపీ

మిగతా 2లో

టీచర్ టూ.. హోమ్ మినిస్టర్

-ఉత్తరాంధ్ర నుంచి రెండో పర్యాయం వంగలపూడి అనితకు అవకాశం -గతంలో కళా వెంకటరావు దక్కగా... ప్రస్తుతం ఆమెకు...

పాయకరావుపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను హోం మంత్రి పదవి వరించింది. గత 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో ఉత్తరాంధ్రకు చెందిన కళా వెంకటరావు టీడీపీ నుంచి హోం మంత్రిగా కొనసాగగా.. అదే పార్టీ నుంచి ఉత్తరాంధ్రకు మరోమారు హోం మంత్రి అవకాశం కలిగింది. ఫైర్ బ్రాండ్‌గా పేరొందిన వంగలపూడి అనితకు ఆ అవకాశం కల్పించారు ఆ పార్టీ అధినేత, సీఎం చంబ్రాబునాయుడు. కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ మహిళలకే హోం మంత్రి పదవి దక్కగా.. చంద్రబాబు కూడా హోంమంత్రిగా మహిళనే నియమించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి ఈ మంత్రివర్గంలో పదవి దక్కించుకున్న ఏకైక ఎమ్మెల్యే వంగలపూడి అనిత.ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ.. పార్టీ పట్ల ఆమె చూపిన విధేయతకు మంత్రి పదవిని కేటాయించిన చంద్రబాబు.. ఈసారి ఏకంగా హోంమంత్రిని చేశారు.ఈ ఎన్నికల్లో టీడీపీ పాయకరావుపేట నుంచి మరోసారి వంగలపూడి అనితకు అవకాశం ఇచ్చింది. అధినేత నమ్మకాన్ని నిలబెడుతూ రికార్డు విక్టరీ కొట్టారు వంగలపూడి అనిత. స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన

మిగతా 2లో

రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం

-జగన్‌కు కళ్ళు, చెవులు రెండు లేవు -డీఎస్సీ ప్రకటన నిరుద్యోగులకు ఒక వరం -పెన్షన్లను ఎన్టీఆర్ భరోసాగా మార్పు - మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడిందని మాజీమంత్రి దాడి వీరభద్ర రావు అన్నారు. స్థానిక లక్ష్మీనారాయణనగర్ లోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులను రాష్ట్ర వ్యాప్తంగా కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో జగన్ ప్రవేశపెట్టిన భూ యాజమాన్య చట్టాన్ని చంద్రబాబు రద్దు చేసారని అన్నారు. ఈ చట్టం ప్రకారంగా వైసీపీ నాయకులకే భూ కబ్జాలు చేసే అధికారాన్నిచ్చి సివిల్ కోర్టులకు కూడా వెళ్ళే అధికారాలు తొలగించారని, ప్రపంచం మొత్తం మీద కోర్టుకు అధికారం తొలగించిన ఏకైక నాయకుడు జగన్ అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న తమ ఆస్తులను జగన్ కబ్జా చేస్తున్నాడనే భయంతో రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న తెలుగువారందరూ తమ సొంత నిధులతో వచ్చి జగన్ను ఓడించడానికి ఓట్లు వేశారని అన్నారు. ఒక సందర్భంలో చంద్రబాబు అన్నట్లుగా ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదో జగన్ ప్రజలకి చూపించారని ఎద్దేవా చేశారు. ప్రజల పేదరికాన్ని గుర్తించి మూడు వేల రూపాయల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచుతూ దానికి ఎన్టీఆర్ భరోసా పేరును పెట్టారని అన్నారు. గత శాసన సభ ఎన్నికలకు ముందు మెగా డీఎస్సిని పెడతామని హామీ ఇచ్చిన జగన్ డీఎస్సిని పెట్టలేదు సరికదా

మిగతా 2లో

ఎన్నికల్లో రూ.2 కోట్ల విలువైన అక్రమ మద్యం స్వాధీనం

-జిల్లా సెబ్ సిబ్బందికి అభినందనలు, ప్రశంసా పత్రాలు : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా అనకాపల్లి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెం ట్ బ్యూరో(సెబ్) అధికారులు, సిబ్బందికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ ఎం.రవి ప్రకాష్ సుమారు రెండు కోట్ల విలువైన అక్రమ మద్యం స్వాధీనం చేసుకో వడం, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకారం అందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేసి, అనకాపల్లి జిల్లాకు పంపించిన ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తన కార్యాలయం లో అభినందించి శుక్రవారం అధికారు లు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజే శారు. ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు వరుసగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఇంచార్జ్, సెబ్ బి.విజయభాస్కర్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కె.జయసింహ చౌదరి, అనకాపల్లి ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్, నర్సీపట్నం ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కె.సునీల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్స్ జి.ప్రసన్నకుమార్, సి.హెచ్.వెంకటేశ్వరరావు, కె.సత్తిబాబులకు జిల్లా ఎస్పీ అందజేశారు.

19 నుంచి జర్నలిస్టులకు

అపోలో ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

-జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున -జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా వైద్య పరీక్షలు

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి అపోలో ఆసుపత్రిలో జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని శుక్రవారం

మిగతా 2లో

రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు ఆత్మీయ స్వాగతం

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: ఒక్క రోజు ప్రత్యేక పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు విశాఖ విమానాశ్రయంలో ఆత్మీయ స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పుష్పగుచ్ఛాలు అందజేసి కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

హౌసింగ్ బోర్డ్ పార్క్ మందుబాబుల ఆట కట్టు!

సూర్య కథనానికి స్పందన

గాజువాక, జూన్ 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 76 హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న పార్కు మందుబాబులకు అడ్డాగా మారుతుందనీ సూర్య లో వచ్చిన కథనానికి న్యూ పోర్ట్ పోలీసులు మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. హౌసింగ్ బోర్డ్ పార్క్ పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా మందు సేవించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని న్యూ పోర్ట్ పోలీసులు మందుబాబులను హెచ్చరించారు. మందుబాబులు సాయంత్రం అయ్యేసరికి వీరంగం సృష్టిస్తున్నారనీ పార్కు చుట్టుపక్కల విద్యుత్ దీపాలేకపోవడంతో చీకటి పడేసరికి మందుబాబులు ఇక్కడకు చేరుకొని పార్కు ఆవరణలో మద్యం సేవిస్తున్నారనీ మద్యం సేవిస్తూ మద్యం సీశాలను పగలగొడుతున్నారనీ స్థానిక మహిళలు ఆరోపించడంతో పాటుగా చుట్టుపక్కల కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారనీ సాయంత్రం వేళలో బ్లూ కోర్ట్ పోలీసులు ఈ ప్రాంతాలలో పూర్తిగా గస్తీ నిర్వహించక పోవడంతో ఇటీవల కాలంలో మందుబాబులు జోరు పార్కు ఆవరణలో

మిగతా 2లో

శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎంపీపీ కవ్వింపు చర్యలు

-క్షేత్ర స్థాయిలో వివాదాలు సృష్టించేలా ప్రారంభించిన నాటకాలు

- ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలంటూ అనవసర ధర్నాలు చేయిస్తున్న వైసీపీ నేత

గుర్ల, జూన్ 14, మేజర్‌న్యూస్: వైసీపీ హయాంలో అధికార దర్పంతో చెలరేగిపోయిన ఓ మండల స్థాయి వైసీపీ నేత ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తుపానులో ఆ పార్టీ కొట్టుకుపోవడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. ఏమి చెయ్యాలో తెలీక దిక్కుతోచని స్థితిలో ఉడత ఊపులు ఊపుతున్నారు. అసహనాన్ని వెళ్ళగక్కే ప్రయత్నంలో తన అనుచరులతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గుర్ల మండల ఎంపీపీ పొట్నూరు ప్రమీల, ఆమె భర్త పొట్నూరు సన్యాసినాయుడులు తమ వైసీపీ హయాంలో అధికార దర్పంతో తమ సొంత గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అధికారులపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చి అన్యాయం గా సస్పెన్షన్ చేయించారు. తనను అన్యాయంగా విధుల్లోంచి తొలగించారాంటూ సదరు ఫీల్డ్ అసిస్టెంట్ హై కోర్ట్ ని అశ్రాయించాడు. సుదీర్ఘ వాదనలు తరువాత ఫీల్డ్ అసిస్టెంట్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హై కోర్ట్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ ను ఇటీవల విధుల్లోకి చేర్చుకున్నారు. ఊహించని రీతిలో రాష్ట్ర స్థాయిలో వైసీపీ అధికారం కోల్పోయింది.దీనితో సదరు ఫీల్డ్ అసిస్టెంట్ ను ఏమీ చెయ్యలేక ఎంపీపీ, ఆమె భర్త తీవ్ర అసహనం చెందారు.

తాను తొలగించినప్ పటికి తిరిగి విధుల్లోకి చేరడంతో తట్టుకోలేకపోతు న్నారు. తమకు పైన అధికారం లేకపోవడంతో కింద తమ చేతుల్లో ఉన్న కొంతమంది అనుచరలతో ఫీల్డ్ అసిస్టెంట్‌కు వ్యతిరేకంగా ధర్నాలు చేయిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలంటూ ఉద్దేశ్యపూర్వకంగా నిరసనలకు తెరలేపారు. తన చేతిలో ఉన్న మనుషులతో అకారణంగా ధర్నాలు చేయిసూ వివాదాలకు తెరలేపుతున్నట్టు మండల వాసుల్లో ప్రధాన చర్చ మొదలైంది. సదరు వైసిపి నేతల ఓర్వలేని తనాన్ని చూసి మండల వాసులు ఛీకొట్టుకుంటున్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలతో కూడుకున్న వైసీపీ నేతల వల్ల అధికార కూటమి కార్యకర్తలకు నష్టం వాటిల్లే ప్రమాదముందంటూ తెలుగుదేశం, జనసేన, బిజెపీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వైసీపీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

విత్తనాల బ్లాక్ మార్కెట్‌పై చర్యలేవి?

నకిలీ విత్తనాలు మందులు విక్రయదారులపై చర్యలు ఎక్కడ?

నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఉన్న విత్తనాల షాప్ లలో కృత్రిమ కొరత సృష్టించడం లేక ఒక బ్రాండ్ కి హైప్ సృష్టించి వాటిని అధిక ధరకు అమ్మేందుకు విత్తన షాప్ లవారి మేధస్సు వారికి తొడైన అధికారులు, వర్షాకాలం మొదలైంది అంటే రైతులకు విత్తనాల హడావిడీ, వ్యాపారులకు బ్లాక్ మార్కెట్ హడావిడి ప్రధానంగా ఖరీఫ్ లో పత్తి,, మిరప , మొక్కజొన్న లాంటి నాణ్యమైన విత్తనాల కోసం రైతులు ప్రముఖమైన కంపెనీ విత్తనాల కోసం ఆశపడటం సహజం, ఈ అవకాశాన్ని అదునుగా తీసుకున్న వ్యాపారులు అధికారుల కరుణతో ప్రధానమైన కంపెనీ విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరకు అమ్మడం మనం చూస్తూనే ఉన్నాం, ఇక అధికారులు తమ వంతుగా తనిఖీలు చేపట్టినప్పటికీ వ్యాపారుల అమ్మక విధానంలో మార్పు రాకపోవడం విచిత్రం. ఇక ప్రభుత్వ బాధ్యతగా అపరాల, ధాన్యపు పంటల విత్తనాలను ఏదో కొద్ది మొత్తంగా ఇచ్చి వారి బాధ్యత ఐపోయింది అన్నట్టు గా ఉండటం గమనార్హం, కేవలం ధాన్యం, అపరాల పంటల విత్తనాలను మాత్రమే కాకుండా మిర్చి, పత్తి లాంటి విత్తనాల ను కూడా ప్రభుత్వ సంస్థ ల ద్వారా ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే చాలా వరకు రైతులకు నాణ్యమైన విత్తనాలను తక్కువ ధరకు విక్రయించి రాష్ట్ర రైతాంగాన్ని కాపాడవచ్చు. రైతులను మోసం చేస్తున్న విత్తన వ్యాపారుల ఆట కట్టించవచ్చు. కానీ ప్రస్తుతం జరుగుతున్నది వ్యాపారులకు అనుకూలంగానే అధికారులు వారి దినచర్యను నిర్వహిస్తున్నారు. తనిఖీలు పేరిట తూతూ మంత్రంగా దాడులు నిర్వహించడం పరిపాటిగా మారింది. నకిలీ విత్తన, మందుల విక్రాయ దారులపైఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలు కనిపించవు.వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారు. ఇది ప్రతి ఏడాది జరుగుతున్న పచ్చి నిజం.

సమష్టి కృషితో ఎన్నికలను విజయవంతం చేశాం..

-అభినందన సభలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున -అధికారులకు, సిబ్బందికి అల్పాహార విందు -ఉత్తమ సేవకులకు జ్ఞాపికలు బహుకరణ

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: జిల్లాలోని అందరి అధికారులు, సిబ్బంది కృషి, సహకారంతోనే 2024 సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. అందరి మధ్యా ఉన్న సమన్వయం ఫలితంగా ఎంతో క్లిష్టమైన ప్రక్రియను చాలా సజావుగా నిర్వహించామని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమైన అధికారులను, సిబ్బందిని అభినందించే క్రమంలో శుక్రవారం సాయంత్రం స్థానిక వి.ఎం.ఆర్డి.ఏ. చిల్డ్రన్ ఏరీనాలో అభినందన సభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్

మిగతా 2లో

టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారనే చెప్పాలి. తన మంత్రి వర్గంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి చోటు కల్పించిన ఆయన.. టీడీపీ అధ్యక్ష బాధ్యతలను కూడా యాదవ వర్గం చేతిలోనే పెట్టడం విశేషం. ఆయన తండ్రి పల్లా సింహాచలం తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. పల్లా శ్రీనివాస్ కూడా టీడీపీలో పనిచేశారు. 2009 ఎన్నికల్లో మాత్రం ప్రజారాజ్యం పార్టీ అవిర్భావంతో.. ఆ పార్టీలో చేరి విశాఖ ఎంపీగా పోటీచేసిన పల్లా శ్రీనివాసరావు, దగ్గుబాటి పురంధేశ్వరికి చుక్కులు చూపించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన దగ్గుబాటి పురంధేశ్వరి విజయం సాధించి కేంద్ర మంత్రిగా కొనసాగారు. ఆ ఎన్నికల్లో పల్లా శ్రీనివాసరావు ఓటమి పాలైనప్పటికీ... ఆయనకు రెండో స్థానం లభించింది. ఆ తర్వాత టీడీపీలో చేరి 2014లో గాజువాక ఎమ్మెల్యేగా పోటీచేశారు. జనసేన తరుపున పవన్‌కళ్యాన్, వైఎస్సార్‌సీపీ తరుపున తిప్పల నాగిరెడ్డి, టీడీపీ తరపున పల్లా పోటీచేసినప్పటికీ... ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి విజయం సాధించారు. అక్కడ పోటీచేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు రెండో స్థానం రాగా... టీడీపీ తరపున పోటీచేసిన పల్లాకు మూడో స్థానం లభించింది. ఆ ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆయనపై కక్ష సాధింపు చర్యలు చేపట్టినప్పటికీ.. పల్లా శ్రీనివాసరావు మాత్రం టీడీపీలోనే కొనసాగారు. మరోపక్క స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష చేశారు. సౌమ్యుడైన పల్లాను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం చేసిన చంద్రబాబునాయుడికి ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

టీచర్ టూ.. హోమ్ మినిస్టర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులను కలుపుకుని వెళ్లి 2024 ఎన్నికల్లో పాయకరావు పేట అసెంబ్లీ స్థానం నుంచి 43,727 ఓట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించు కోవటమే కాకుండా.. హోం మంత్రిగా నియమితులయ్యారు. ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు వంగలపూ డి అనిత. 2014కు ముందు టీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనిత 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు పాయకరా వుపేట ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ఆమెను.. పాయకరావుపేట నుంచి కొవ్వూరుకు పంపింది. అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోయినా.. కూడా టీడీపీ కోసం వంగలపూడి అనిత పనిచేశారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేస్తూ వైసీపీ విధానాలను ఎండగడుతూ వచ్చారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్నా వెనక్కి తగ్గలేదు.

రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సుమారు పది వేల గ్రామ స్థాయి ప్రాథమిక పాఠశాలలను నిర్దాక్షిణ్యంగా మూసివేసారని, గ్రామీణ విద్యార్థులు నాలుగు కి.మీ దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్ళలేక చదువు మానేసి కూలి పనులకు నిమగ్నం అయ్యిపోయారని అన్నారు. చంద్రబాబు ఒకేసారి 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను నియమించడానికి డీఎస్సి ప్రకటించడం నిరుద్యోగులకు ఒక వరమని అన్నారు. క్రమంగా పరిపాలన వ్యవహారాలను శాఖల వారీగా సమీక్షించి గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలను, భూ కబ్జాల పై విచారణను జరిపించి సంభందిత అధికారులపై చట్ట పరమైన చర్యల్ని తీసుకుంటారని అన్నారు. ప్రమాణస్వీకారం జరిగిన 24 గంటల్లోనే జగన్ కు తనతో మిగిలిన ప్రజా ప్రతినిధులు జ్ఞాపకం వచ్చారని, శిశుపాలుడు తప్పులను లెక్కబెట్టినట్లు తెలుగుదేశం ప్రభుత్వం తప్పులను లెక్కపెట్టాలని ఆదేశించినట్లు తెలిసింది అన్నారు. జగన్ తప్పులను లెక్కబెట్టడం చేతకాక ఐదేళ్ల తప్పులకు పరిష్కారంగా ప్రజలు జగన్ను ఓడించారని, అధికారంలో ఉన్నంత సేపు బ్రోకర్లను, డాఫర్లను, కబ్జాదారులను ప్రోత్సహించి సుమారు 75 శాతం తన ప్రజా ప్రతినిధులను కలవడానికిగాని, మాట్లాడడానికి గాని నిరాకరించారని అన్నారు. దృతరాష్ట్రుడికి కల్లులేవుగాని చెవులు ఉండేవని, జగన్ కు కళ్ళు, చెవులు కూడా లేవు అని ఎద్దేవా చేశారు. ముఖ్య మంత్రి అంటే ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ఆస్తులకు, ప్రజలకు చక్రవర్తిని అనే భావనతో ప్రజలకు నరకం చూపించినందుకు ప్రజలు గుణపాఠం చెప్పారనే విషయాన్ని ఆయన గమనించి తాను చేసిన అక్రమాలను రాష్ట్ర ప్రజలకి వివరించి క్షమాపణ చెప్పాలి అన్నారు. శాసన మండలి సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ శాసన మండలిలో తమకు మెజారిటీ ఉందని కాబట్టి ప్రభుత్వ విధానాలను, ప్రజలు గెలిపించిన ప్రభుత్వాన్ని నడవనీయకుండా అన్ని విధానాలను అడ్డుకోమని హితబోధ చేశారని, ప్రధానంగా చంద్రబాబు రద్దు చేసిన భూ యాజమాన్య చట్టం శాసన సభ ఆమోదం పొందిన తరువాత శాసన మండలిలో వ్యతిరేకించమని ఆదేశాలు ఇచ్చారని అన్నారు. పదవి పోయినా తన విధానాలను మార్చుకోకుండా ఓడినా కూడా తనను ఓడించిన ప్రజల పై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడానికి తన పార్టీకి ఆదేశాలు ఇవ్వడం దురదృష్టకరం అని ఆయన మండిపడ్డారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి కరపత్రాలు
విడుదల చేసిన డాక్టర్. జహీర్ అహ్మద్
ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో 16వ తేదీ, ఆదివారం ఉదయం 9 గంటల నుండి వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, పిల్లల డాక్టర్. ముస్తాఫ్ అహ్మద్ కరపత్రాలను విడుదల చేసి, అందరూ కూడా ఈ వైద్య శిబిరంలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి గుడ్డి కి సంబంధించిన శస్త్ర చికిత్సలు, అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడును, ఎవరికైనా ఆపరేషన్లు పడినచో శంకర్ ఫౌండేషన్ వారే దగ్గరుండి ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. కావున ఈ వైద్య శిబిరాన్ని ఆంధ్ర వినియోగించుకోవాలని సంస్థ అధ్యక్షులు అప్పారావు కోరారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటం రాజుగారు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి
కల్యాణోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమని పర్వతంపై వెంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు ఈ వేడుకలు నేత్రపర్వంగా జరుగుతాయి. 17న విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం 18వ తేదీ సాయంత్రం 6.30గంటలకు మేళతాళాలు మంగళ వాయిద్యాలతో శ్రీవారి కళ్యాణాన్ని దేదీప్యమానంగా నిర్వహిస్తారు. 19వ తేదీన సుప్రభాత సేవ, హెూమాలు,20న పండిత గోష్ఠి, మహాదాశీర్వచనం ఉంటుంది. 21వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామి వారి తెప్పోత్సవం,22వ తేదీన పూర్ణాహుతి, సముద్రస్నానం, జరుగుతుంది. 23న శ్రీ పుష్పయాగం, రుత్విక్సన్మానంతో ఉత్సవాలు ముగుస్తాయి.,29వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు.

పింఛన్ పథకానికి ఎన్టీఆర్
భరోసాగా పేరు పునరుద్ధరణ

నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లల పింఛన్ పథకానికి వైఎస్సాఆర్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు రూ. 3వేలు ఉన్న పెన్షన్ రూ.4వేలకు పెంపు,పెన్షన్ల పెంపు ఎవరికి ఎలా అంటే? వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులు, దప్పు కళాకారులు, హెచ్ఐవి బాధితులు, హిజ్రాలకు 4,000(గతంలో 3వేలు) దివ్యాంగులకు 6,000(గతంలో 3వేలు) కుష్టుతో వైకల్యం సంభవించినవారికి 6,000కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్నవారికి, డయాలసిస్ స్టేజీకి ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు 10,000(గతంలో 5వేలు) మంచానికి పరిమితమైనవారికి 15,000 (గతంలో ?5వేలు) చంద్రబాబు ఎన్నికల హామీలను అనుసరించి ఈ మార్పులు చేసి జూలై 1వ తేదీన అందజేసే పెన్షన్లు ఇంటి వద్దకే అందించే కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టింది.

హౌసింగ్ బోర్డ్ పార్క్ మందుబాబుల ఆట కట్టు!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ అవుతుందని స్థానికులు సూర్య ప్రతినిధి దగ్గర వాపోవడంతో సూర్య పేపర్ లో వచ్చిన కథనానికి తక్షణమే న్యూ పోర్ట్ పోలీసులు స్పందించి మందుబాబులు ఆగడాల నుంచి కాలనీవాసులను రక్షించారు. ఈ సందర్భంగా న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ పోలీసులు మాట్లాడుతూ బహిరంగంగా మందు సేవించిన, అసంఘిక కార్యకలాపాలు చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మందుబాబులకు హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ చేశారు.

గాయత్రిలో జాబ్ మేళా

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: ఈనెల 15 వ తేదీ శనివారం గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రాంగణం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు ఓకే ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళా లో ఐ. సి. ఐ సి.ఐ బ్యాంకు, అపోలో ఫార్మసీ, ముత్తుట్ ఫైనాన్స్, ర్యాండ్స్ పే టియం, నవతా ట్రాన్స్ పోర్ట్ వంటి ప్రముఖ, పేటీయం వంటి ప్రముఖ సంస్థలు బ్రాంచ్ ఎక్సక్యూటివ్,ప్రొభిషనరీ ఆఫీసర్స్,ఎస్.బి.ఐ కార్డ్స్ భారత్ పే అసోసియేట్స్, ఫీల్డ్ సేల్స్ ఎక్సక్యూటివ్, డేటా ఎంట్రీ, హబ్ ఆపరేటర్స్, కస్టమర్ సర్వీస్ వంటి ఉద్యోగాలు భర్తీ కోసం ఈ డ్రైవ్ లో పాల్గొంటున్నట్టు అయన తెలిపారు. ఈ జాబ్ మేళలో బి.ఎస్సి (అన్ని గ్రూప్ లు), బి.బి.ఏ, బి.ఉత్తిర్ణులైన విద్యార్థులు పాల్గొనవచ్చని మరిన్ని వివరాలకు కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ కె. బాలసుందర్, 9912744743 నెంబర్ నందు సంప్రదించవచ్చని అయన ప్రకటనలో తెలియజేసారు.

19 నుంచి జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగిన జిల్లాలోని జర్నలిస్టులందరి వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా అపోలో ఆసుపత్రి యాజమాన్యానికి పంపించామని చెప్పారు. సంబంధిత జాబితాను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులు ఆరిలోవలోని అపోలో ఆసుపత్రిలో 19వ తేదీ ఉదయం 8.00 నుంచి 9.30 గంటల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. పరీక్షల అనంతరం రిపోర్టులు వచ్చాక వైద్యుడిని సంప్రదించి చెకప్ కూడా చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. వైద్య పరీక్షలు రోజుకు 50 మంది చొప్పున సోమవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక వివరాలు ఫోన్ ద్వారా తెలియజేయాలి ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న వైద్య పరీక్షల నిమిత్తం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి తెలియజేయాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. పి.ఆర్.వో. కిశోర్ కు ఫోన్ నెం.80086 56504 ద్వారా తెలియజేయాలని చెప్పారు.

భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదే

- ప్రకృతి ఆధారిత పంటలు తిని ఆరోగ్యంగా జీవించండి
- ఎకో వైజాగ్ ను జయప్రదం చేయండి
- ప్రజ్ఞాన్ కుమార్, సెక్రటరీ, విశాఖ ఎన్జీఓ అసోసియేషన్

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదే అని విశాఖ ఎన్జీఓ అసోసియేషన్ సెక్రటరీ ప్రజ్ఞాన్ కుమార్, పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జివిఎంసి వద్ద గల టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద కలిసి మాట్లాడారు. ఈమేరకు ఆయన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇలా కలిసి మాట్లాడు కోవడం ఆనందదాయకం అన్నారు. పర్యావరణ మాసోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరూ "మన భూమి పరిరక్షణ మన బాధ్యత" అనె ఆలోచనతో పని చేయాలన్నా రు. ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నేపథ్యం (థీమ్)- భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై దృష్టి సారిస్తుందని ఐక్యరాజ్యసమితి పేర్కొందన్నారు. ఈ ఏడాది నినాదం "మా భూమి. మన భవిష్యత్తు. మేము, మా తరం భూమి పునరుద్ధరణ." అని వివరించారు. ఎకో వైజాగ్ ను విజయవంతం చేయాలని, ప్రకృతి ఆధారిత పంటలు పండించాలని, వాటి ఆహారంగా తీసుకోవాలని కోరారు. బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించబడుతున్న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఐక్యరాజ్యసమితి సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) యొక్క పర్యావరణ కోణాల మీద పురోగతిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఇపి) నేతృత్వంలో, ప్రతి సంవత్సరం 150 దేశాలు పాల్గొంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, సమూహాలు, ప్రభుత్వాలు, ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ అంశాల కోసం "ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం" నిర్వహిస్తున్నారు అని వివరించారు. ఈ సందర్భంగా స్వాంతన సంస్థ ప్రతినిధి యాని గ్రేస్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా జీవించాలని, ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి పెంచండి అని కోరారు. తాము ఇందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థల ప్రతినిధులు స్నేహ, రాచెల్, జెవి రత్నం, నిమ్మకాయల భాస్కర్, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై హర్షం

నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుతీరిన వెంటనే భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయడం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కమిటీ సభ్యులు వై.చలపతిరావు తెలిపారు. గత ప్రభుత్వం పాలనలో భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని న్యాయవాదులు తెలిపిన నిరసనలకు ఫలితం దక్కిందని ఈ ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్తుకు పునాదులు వేస్తూ ముందుకు సాగడంపై ధన్యవాదాలు తెలియజేస్తూ కూటమి నాయకులు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాం . వై. చలపతిరావు (ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సభ్యులు), శ్రీకాకుళం.

చంద్రబాబు
-నాడు జగన్ పంచన -యూనియన్ నేత అక్రమాలపై విచారణకు డిమాండ్ -వాణిజ్య పన్నుల శాఖలో కలకలం

అనకాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: నాడు జగన్ పంచన చేరి తెలుగు దేశం పార్టీని నష్టపరిచిన యూనియన్ నాయకుడు ఇపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోతో వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని ది కమర్షియల్ టాక్సెస్ ఎన్జీవోస్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పి. సూర్యనారాయణ, కార్యదర్శి జె. జగదీశ్ కుమార్ ఒక ప్రకటనలో తీవ్ర ఆరోపణలు చేసారు. వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ, సంఘ నాయకుడిగా చలామణి అవుతూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నాడనే అభియోగంతో శాఖాపరమైన నివేదిక ఆధారంగా ప్రభుత్వం కే.ఆర్ సూర్యనారాయణ పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని తెలిపారు. అలాగే అందుకు సహకరించిన ఇతర ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు కూడా అప్పటి ప్రభుత్వం సస్పెన్షన్ చేయడం, వారు జైలు పాలు కావడం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. కానీ సదరు నాయకుడు మాత్రం అజ్ఞాతంలోకి వెళ్లి ప్రభుత్వానికి దొరకకుండా, అరెస్ట్ కాకుండా సుమారు రోజుకు కోటి రూపాయల పైగా ఫీజు చెల్లించి తనవరకు మాత్రమే స్టే తెచ్చుకున్న సంగతి తెలిసిందేనని, తనవెంట నడిచిన ఇతర ఉద్యోగుల సస్పెన్షన్ విషయం ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలివేయడం జరిగిందని అన్నారు. వాణిజ్య పన్నుల శాఖలో ఉన్న ఉద్యోగ సంఘాలలో ఒక సంఘంగా ఉన్న ఏపీ సిటీ సర్వీసెస్ అసోసియేషన్ సంఘమునకు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కేఆర్ సూర్యనారాయణకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూరాయో ఉద్యోగులకు, అధికారులందరికీ తెలిసిన విషయమేనని, ఇది అవినీతి అక్రమ సంపాదన కాదంటారా అని ప్రశ్నించారు. సూర్యనారాయణ సంఘానికి ఓ.డి (ఆన్ డ్యూటీ) ఫెసిలిటీ లేకపోయినా ఇతర సంఘాలకు ఉన్న సౌకర్యాన్ని అక్రమంగా, చట్ట విరుద్ధంగా తాను పొందడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయకులు, సామాన్య కార్యకర్తలు, సంఘ నాయకులు ఎవరైనా నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రిని కలవడం పరిపాటి అని అన్నారు. కానీ కే.ఆర్ సూర్యనారాయణ అనే వ్యక్తి ప్రభుత్వం మారగానే నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రితో ఫోటో దిగి ఆయన తనకు అనుకూలంగా ఉన్నారని, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేశానని శాఖలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ ఫోటోను రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ చూపిస్తూ నేను కూడా ఉన్నాను నన్ను నాయకుడిగా గుర్తించండి అనే విపరీత ధోరణిలో ఉండడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. తన అక్రమాలను సమర్థిస్తే ఒక విధంగా వ్యతిరేకిస్తే మరో విధంగా ఉన్నతాధికారులను బెదిరించడం సూర్యనారాయణకి వెన్నతో పెట్టిన విద్య అని వాణిజ్య పన్నుల శాఖలో అందరికీ తెలిసిందేనని అన్నారు. మరొక సత్యదూరమైన విషయం ఏమిటంటే ప్రస్తుత ముఖ్యమంత్రి తన కేసు విషయమై ప్రముఖ న్యాయవాది లూథ్ర కి చెప్పి తన సహకారాన్ని అందించానని దుష్ప్రచారం చేసుకోవడం దారుణమని అన్నారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ను నానా దుర్భాషలాడి విమర్శించిన వీడియోలు యూట్యూబ్లలో కోకొల్లలు గా ఉన్నాయని, ఇటువంటి వ్యక్తి పట్ల టీడీపీ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా పంథాలో అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ తన కార్య కలాపాలను కొనసాగిస్తున్నారని, గతంలో కూడా ఇలాగే ఉన్నతాధికారులను, చివరకు ప్రభుత్వం మీద కూడ గవర్నర్ గారికి ఫిర్యాదు చేసి తన బ్లాక్ మెయిల్ రాజకీయాన్ని ప్రదర్శించి అప్పటి ప్రభుత్వం నకు దొరికిపోయిన సంగతి పత్రికల ద్వారా మనందరికీ తెలిసిందేనని అన్నారు. నియంత్రపు పోకడలు, బ్లాక్ మెయిల్ రాజకీయ పద్ధతులను అనుసరించి సూర్యనారాయణ తీసుకున్న నిర్ణయాలకు చాలామంది ఉద్యోగులు సస్పెన్షన్లు, జైలు శిక్షలు, ఎంక్వైరీలతో ఇప్పటికి మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారని అన్నారు. అధికారుల మీద తీవ్రమైన ఆరోపణలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే స్థానంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న తన వారిని మాత్రమే రక్షించుకునే ప్రయత్నం లో భాగంగా ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకురావడం వీటన్నింటికీ సరైన పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తీసుకున్న శాఖా పరమైన పునర్వ్యవస్థీకరణలో భాగంగా బదిలీలలో సామాన్య ఉద్యోగులు కూడా తీవ్రంగా నష్టపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇపుడు కొత్త ప్రభుత్వం ఏర్పడి బదిలీలు సమీపిస్తున్న ఈ తరుణంలో కొత్త నాటకాలకు తెరతీయడం ద్వారా ఉద్యోగులను మరోసారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేశారని, ఆ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తో సాన్నిహిత్యాన్ని నడిపి తన సంఘానికి (ఏ పీ జి ఈ ఏ) చట్ట విరుద్ధంగా గుర్తింపు తెచ్చుకొని ఓ డి సౌకర్యం పొందడం జరిగిందని అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులను తన దైన శైలిలో బ్లాక్ మెయిల్ తో ఇబ్బందులకు గురి చేసే నైజం ఉన్న ఉద్యోగ సంఘ నాయకుడు సూర్యనారాయణని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరంగా పెట్టాలని నూతన ప్రభుత్వం కూడా ఇతనిపై ఉన్న అన్ని కేసులను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడమే కాకుండా ఇతని సంఘం యొక్క గుర్తింపును రద్దు చేయాలని ది సిటీ ఎన్జీవో అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

సమష్టి కృషితో ఎన్నికలను విజయవంతం చేశాం..

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ తదితర ఉన్నత అధికారులు భాగస్వామ్యమై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఎఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఉద్యోగులు అందించిన సేవలను కొనియా డారు. అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని, ఇదే రకమైన ఫలితాలను సాధించాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఆర్వోలకు, నోడల్ అధికారులకు, ఇతర సిబ్బందికి జ్ఞాపికలు అందజేశారు. అభినందన సభలో భాగంగా జిల్లా కలెక్టర్ ను, పోలీస్ కమిషనర్ ను, ఇతర ఉన్నత స్థాయి అధికారులను ఆర్వోలు, ఇతర అధికారులు సత్కరించారు. అనంతరం ఉద్యోగులకు జిల్లా యంత్రాంగం తరపున అల్పాహార విందు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇతర

అధికారులు ఉద్యోగులు, సిబ్బందితో కలిసి అల్పాహారం స్వీకరించారు.

టమాటా ధర సెంచరీవైపు.. ఉల్లి, కూరగాయల ధరలు పైపైకి

నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: మార్కెట్లలో నాణ్యమైన మొదటి రకం టమాటా ధర రూ. రూ.80-90 వరకు పలుకుతోంది.రెండో రకం టమాటాను రూ.60-70కి అమ్ముతున్నారు. అటు హెూల్సేల్ మార్కెట్లలో రూ.120కి మూడు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. మరోవైపు ఉల్లిపాయల ధర కూడా భారీగా పెరిగింది. కేజీ ఉల్లి రేట్ రూ.50-60 పలుకుతోంది. టమాటా, ఉల్లి రేట్లతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు.దేశంలో ఉల్ల

మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడే మాటలు
భరోసాకే తప్ప వాస్తవాలు కావు
మాజీ మంత్రిగుండ అప్పల సూర్యనారాయణ

శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రతి వ్యక్తికి తన జీవితంలో ఉత్తమ స్థాయికి ఎదగడానికి అవకాశాలతో పాటు అవకాశాన్ని నిలుపుకోవడానికి వ్యక్తిగత క్రమశిక్షణ ఉత్తమ మార్గాల వైపు మనసు నిలుపుకోవడం అవసరమనిమాజీ మంత్రివర్యులు గుండ అప్పలసూర్య నారాయణ వ్యాఖ్యానించారు. కుటుంబ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి బ్రహ్మాండమైన అవకాశాలు వచ్చిన సం దర్భంలో వాటిని నిలబెట్టుకోవడానికి తీసుకొన్న చర్యలు శూన్యమే అని భావించి ప్రజలు చంద్రబాబునాయుడు గారికి బ్రహ్మ రథం పట్టి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఈయనే అన్న భావన ప్రజానికం భావిస్తున్న సందర్భంలో ఈ అవకాశా న్ని చంద్రబాబునాయుడు వినియోగించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటారు తప్ప అవకాశాన్ని వదులుకోరని అర్థం చేసుకోవాలని తెలియజేశారు. సఉద్దేశంతో శాసనసభ ఏదైనా చట్టం చేస్తే ఇంకా మెరుగైన విధంగా సలహాలు ఇచ్చి గౌరవం పొందాలి తప్ప శాసనమండలి ప్రజహిత కార్యక్రమానికి అడ్డుకునే వేదికగా మార్చడం ఏమాత్రం సమాజహితం కాదు అనే విషయం గురించి ప్రజలుకు పూర్తి అవగాహన ఉంది అనే విషయం మీరు తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో పాలక,ప్రతిపక్షాలు రెండు సమానమే. అందువల్ల మంచి ప్రతిపక్ష పార్టీగా ప్రజలు దగ్గర గుర్తింపు పొందాలి తప్ప మరొక మూరపు ఆలోచన ఉండకూడదు అని తెలియజేశారు.

నేటి యువతే, రేపటి భవిత
- ప్రపంచ రక్తదాత దినోత్సవంలో లయన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్



శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: నేటి యువతే, రేపటి భవిత అని లయన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ శుక్రవారం అన్నారు. స్థానిక లైన్స్ బ్లడ్ బ్యాంకు లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జరిగిన రక్త దాన శిబిరంలో ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడుతూ రక్త దాతలు ప్రాణదాతలని ఒకరి ప్రాణం కాపాడాలంటే అందులో రక్త దాతలు కీలకమన్నారు. ప్రతీ రక్త దాతకు శిరస్సు వంచి పాదాభివందనమన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న మెంటార్ నటుకుల మోహన్,ప్రముఖ వైద్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్,విశిష్ట అతిధులు లైన్ క్లబ్ సెంట్రల్ ప్రముఖ వైద్యురాలు పైడి. సింధూర, లైన్ బి.దేవభూసన్ లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రక్త కొరత ఉందని, ప్రపంచంలో ప్రతి రోజు ఎంతో మందికి రక్తం అందక చనిపోతున్నారని, రక్త దాతలు సహకారంతో ఎన్నో ప్రాణాలను కాపాడుగలుతున్నామన్నారు. అటువంటి రక్త దాతలకు గుర్తింపుగా ఈ రోజు రక్త దాతల దినోత్సవంగా జరుపుకోవటం హర్షణీయమన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం కావటంతో మథర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తాన్ని చిందించిన లైన్స్ క్లబ్ సెంట్రల్ సభ్యురాలు జోగి. భారతి, జోగి రాజు, బమ్మిడి. రాజారావు, బమ్మిడి.లోకేష్, ధర్మాన రాజేష్ , ధర్మాన వంశి లను ఘనముగా సత్కరించి అభినందించారు. ఈ రోజు లైన్స్ సభ్యురాలు జోగి. భారతి జన్మదినం కావటంతో తన రక్తపు సిరాను చిందించటంతో లైన్ క్లబ్ సెంట్రల్ సభ్యులతో పాటు పలువురు వక్తలు అభినందించి ప్రతి ఒక్కరూ తమ జన్మదినాన రక్త దానం చేసి పది మంది ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ క్లబ్ సభ్యులు ఉర్లం. శివతేజ, మథర్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌత్, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, టెక్నీషియన్ కె. దుర్గ, వై. వందన , తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో నిండు ప్రాణాలను కాపాడవచ్చు
- రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకురావాలి
- శాసన సభ్యులు గోండు శంకర్

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: రక్తదానం వలన కొందరు నిండు ప్రాణాలను కాపాడటంతో పాటు రక్తదానం చేసే వారి ఆరోగ్యం కూడా మరింత మెరుగుపడుతుందని శాసన సభ్యులు గోండు శంకర్ పేర్కొన్నారు. రక్తదానం చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయనే అపోహలు, భయాలకు గురికావద్దని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులు, ఉత్సాహవంతులైన యువత రక్తదానానికి స్వచ్ఛంధంగా ముందుకురావాలని కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం కార్యక్రమం భాగంగా రెడ్ క్రాస్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ ఆదిత్య కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థిని విద్యార్థులు, గొలివి ఆసుపత్రి సిబ్బంది 15 మంది, తపాల శాఖ సిబ్బంది 10 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, సెక్రెటరీ బలివాడ మల్లేశ్వర రావు, ఎం సి మెంబెర్స్ నిక్కు అప్పన్న, నూక సన్యాసి రావు, అందవరపు కళ్యాణ్ చక్రవర్తి, చిన్మయ్య రావు, పి. రజనీకాంత్ రావు, ఎయిడ్స్ డి.పి.ఓ ఉమామహేశ్వర రావు, సీఈవో సెట్రీ ప్రసాదరావు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, వివిధ కళాశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు, స్వచంద సంఘాల సభ్యులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అవసరాలపై దృష్టి సారించాలి
ఎంపీ తనూజకు మాజీ సీఎం జగన్ సూచన

పార్వతీపురం, జూన్ 14, మేజర్‌న్యూస్: పార్లమెంటు పరిధిలోని అత్యధిక సంఖ్యాక గిరిజనుల అవసరాలు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజల మన్నన లు అందిపుచ్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మడి తనుజారానికి సూచించారు. ఎంపీగా గెలిచిన అనంతరం కుటుంబ సమేతంగా మాజీ సీఎం జగన్ ను మర్యాదపూర్వకంగా శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో జగన్ ను కలిశారు. ఈ సందర్భంగా ముందుగా ఎంపిక అభినందిస్తూ ఆశీర్వదించారు. పార్లమెంటు పరిధిలోని ప్రజల అవసరాలు సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి ఆకాంక్షల మేరకు ముందుకు పోవాలని ఆ క్రమంలో రాజీలేని పోరాటాన్ని ప్రదర్శించాలని జగన్ సూచించారు. ఎంపీ తో పాటు ఆమె భర్త శెట్టి వినయ్ ఉన్నారు.

ఐ.ఐ.హెచ్.టిలో స్పాట్ అడ్మిషన్లు
సహాయ సంచాలకులు సాయి ప్రసాద్

శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుచుచున్న సంస్థ. 1992 వ సంవత్సరంలో ప్రారంభించబడిన సి హెచ్ సాయి ప్రసాద్ సహాయ సంచాలకులు చేనేత జౌలు శాఖ, శ్రీకాకుళం వారు తెలిపారు. సంస్థలో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ టెక్నాలజీలో 3 సంవత్సరముల డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళి శాఖ వారిచే సర్టిఫికేట్స్ జారి చేయబడును. ఈ సంస్థ లో దక్షణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కీరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి, రాష్ట్రములకు సంబంధించిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించబడుచున్నాయి. భారతదేశంలో ఉన్న 10 హ్యాండ్ లూమ్ ఇనిస్టిట్యూట్స్ లో వెంకటగిరి ఇనిస్టిట్యూట్ ఒకటి, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించబడుతాయి, ఈ కోర్సు పూర్తి చేసిన వారికి పలు చేనేత మరియు జౌళి శాఖకు సంబంధించిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల యందు, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉన్నత చదువులు చదవాలను కున్న వారికి ఈ కోర్సు చేసిన తరువాత నేరుగా రెండవ సంవత్సరం బి. టెక్, నందు ప్రవేసించవచ్చు. ఈ కోర్సు చదివేవారందరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు స్టైపెండ్ పొందుటకు అర్హులు, ఇతర వివరముల కొరకు కాలేజి వెబ్ సైట్ www.lihtvgr.comను సందర్శించ గలరు మరింత సమాచారం కొరకు పోన్ నంబర్లు 9441795408, 9866169908, 9010243054 లను సంప్రదించ గలరు. 20-06-2024 న స్పాట్ అడ్మిషన్లు కొరకు వెంకటగిరి ఇనిస్టిట్యూట్ నందు హాజరు కావలెను.

ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభం అయ్యేవరకు
తన అన్నా క్యాంటీన్ కొనసాగుతుంది
:ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: గత తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభమైన అన్నా కాంటీన్లను వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేస్తూ పేదల కడుపు కొట్టడంతో, పేదల ఆకలి తీర్చడం లక్ష్యంగా, తెదేపా అధినేత చంద్రబాబు మానసపుత్రిక లాంటి అన్నా క్యాంటీన్ ఆశయాన్ని కొనసాగిస్తూ గొండు శంకర్ తన స్వంత నిధులతో నగరంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన విషయం విధితమే. తిరిగి తెదేపా హయాంలో అన్నా క్యాంటీన్లు పునరుద్దరించేంతవరకు దానిని నిరంతరాయంగా కొనసాగిస్తానని అయన హామీనిచ్చారు. వైసీపీ అధికారంలో వున్నప్పటికి మానవ సేవే మాధవ సేవగా భావించి అన్నా క్యాంటీన్ తో అన్నార్తులకు అండగా నిలిచారు. నేటికీ 422రోజులుగా ప్రభుత్వ హయాంలో తిరిగి ప్రారంభం అయ్యేంతవరకు అన్న క్యాంటీన్ నడుపుతానని ఇచ్చిన మాట మేరకు నిరంతరాయంగా నగరంలో రెండు ప్రాంతాల్లోను నిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ వస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు అన్నా క్యాంటీన్లా పునరుద్దరణకు సంతకం చేసినప్పటికి, తాను అన్న మాటకు కట్టుబడి వున్నారు శంకర్. ప్రభుత్వ అన్నా క్యాంటీన్ ప్రారంభమయ్యేవరకు తాను అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో తన క్యాంటీన్లను కొనసాగిస్తున్నారు. ఎంత ఖర్చు అయినా ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమయ్యేవరకు దానిని కొనసాగిస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ మరోసారి స్పష్టం చేసారు.

ఇప్పటికైనా ఐటిఐ విద్యార్థుల కష్టాలు తీరేనా..?

- జిల్లాలో పరీక్షా కేంద్రం ఏర్పాటు జరిగేనా..?
- ఉన్నత అధికారులూ... కాస్త దృష్టి సారించండి..

పార్వతీపురం, జూన్ 14, మేజర్‌న్యూస్: ఇల్లు అలకగానే సంబరం కాదు అన్న మాదిరి పార్వతీపురం మన్యం జిల్లా పరిస్థితి దాపురించింది. పేరుకే కొత్త జిల్లా అమలకు నోచుకోని ఎన్నో సదుపాయాలు ఇక్కడ తరచూ కనిపిస్తూ ఉండటం సహజం. విద్యారంగపరంగా మరిన్ని అవస్థలు తలెత్తుకునే పరిస్థితులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. నూతనంగా ఏర్పడిన మన్యం జిల్లాకు మొదటి కలెక్టర్ గా నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి వరుసగా రెండుసార్లు 10 పరీక్ష ఉత్తీర్ణత శాతం లో జిల్లాకు రాష్ట్రంలోనే మొదటి స్థానం వచ్చింది. అంతవరకు బాగున్నప్పటికీ సాంకేతిక విద్య అవకాశాలు అమలులో అధికారులు సంతృప్తికర నిర్ణయం చేయడం లేదనడానికి ఐటిఐ విద్యార్థుల కష్టాలే ప్రత్యక్ష సాక్షంగా కనిపిస్తున్నాయి. మన్యం జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ పరంగా భద్రగిరి సీతంపేట సాలూరు లలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలు, పార్వతీపురం (జ్యోతి, భ్రమరాంబ), సీతానగరం తెర్లి ప్రైవేట్ అయితే కళాశాలలో లలో విద్యార్థిని విద్యార్థులు దాదాపు 1800 నుండి 2000 వరకు సాంకేతిక శిక్షణ పొందుతున్నారు. వీరందరికీ ప్రయోగ పరీక్షలు తమ తమ కళాశాలలో జరుగుతున్నప్పటికీ సంవత్సరాంతపు పరీక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ జరగకుండా పొరుగు జిల్లాల్లో చేపట్టడం విద్యార్థుల కష్టాలకు కారణమవుతుంది. గత ఏడాది ఇదే విషయమే విద్యార్థి సంఘాలు విద్యార్థులు అధికారులు దృష్టి తీసుకు వెళ్లినప్పటికీ అప్పటికే సమయం మించి పోవడంతో చేసేది ఏమీ లేక అధికారులు చేతులెత్తేశారు. అయితే సాధారణ ఎన్నికల నేపథ్యంలో దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించుగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు పరిస్థితులు కానరావడం లేదు. పరీక్షా సమయం దగ్గర పడుతున్నదంతో నిర్ణయాధికారం తీసుకోకపోవడంతో మరోమారు జిల్లా విద్యార్థులకు పరీక్ష కష్టాలు తప్పే పరిస్థితి ఉండదేమో నన్న ఆందోళనలో విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఉన్నాయి. గతంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో పార్వతిపురం కేంద్రంగా పరీక్షలు నిర్వహించేవారు ప్రైవేట్ అయితే కళాశాలలో ఈ పరీక్షలు చేపట్టే అన్ని విధాల అవకాశాలు ఉన్నప్పటికీ జిల్లా విభజన తర్వాత అధికారుల నిర్లక్ష్యం మూలంగా సెంటర్ రాకుండా పోయిందని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో పరీక్షల నిర్వహణకు అనుకూలమైన అవకాశాలు ఉన్న సంబంధిత కళాశాలలో నిర్వహించి విద్యార్థుల కష్టాలను కొంతమేరకైనా తీరుస్తారన్న ఆస్తో విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. అన్ని రంగాల అనువైన అవకాశాల సమకూర్పులో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల కష్టాలను నివృత్తి చేయగలరని ఆశతో ఎదురు చూస్తున్నారు మరి అధికారుల చిత్రం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో
ప్రపంచ రక్తదతల దినోత్సవం

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ కార్యక్రమంలో పాల్గొని పోస్టల్ అధికారులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అయోధ్య రామమందిర సావనీర్‌ను గౌరవనీయులైన ఎమ్మెల్యే శ్రీ గోండు శంకర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ జగన్ మోహన్‌కు కూడా అందించారు. కార్యక్రమంలో పోస్టాఫీసు సూపరింటెండెంట్ శ్రీ వి హరిబాబు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు శ్రీ కె శ్యామ్ సుందర్ రావు, రిటైర్డ్ అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీ రజనీకాంత్ రావు, ఆర్డ్స్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లే క్యాన్సర్‌కి కారణం
-వ్యాధిని జయించాలంటే మానసిక ధైర్యం ఎంతో అవసరం
-డి ఎం అండ్ హెచ్ ఓ డా బి మీనాక్షి

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లే క్యాన్సర్ కి కారణం అని, అటువంటి వ్యాధిని జయించాలంటే మానసిక ధైర్యం ఎంతో అవసరం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.మీనాక్షి అన్నారు. జూన్ 13వ తేదీన శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని, జిల్లా ఆసుపత్రి టెక్కలి ఆవరణంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.మీనాక్షి ఆధ్వర్యంలో మరియు జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారిని సి.పి.శ్రీదేవి పర్యవేక్షణలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా.రవి వెంకటాచలం, డిసిహెచ్ఎస్ డా.రాజ్యలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ డా. నరసింగరావు, నోడల్ అధికారి నాగేంద్ర నాయుడు పాల్గొని మాట్లాడారు. అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్ల కారణంగా ఈ వ్యాధి విపరీతంగా వ్యాపిస్తుందని అన్నారు. ఊబకాయం వ్యాయామం లేకపోవడం, మద్యం సేవించడం. ధూమపానం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఎంతో భయపడిపోతారని, కానీ ఈ వ్యాధిని జయించాలంటే మానసిక ధైర్యం ఎంతో అవసరం అని తెలిపారు జిల్లా ఎన్సీడీ కార్యక్రమాధికారిని డాక్టర్ సి.పి.శ్రీదేవి మాట్లాడుతూ

ల ఈ శిక్షణలో 40 మంది చొప్పున మూడు రోజులపాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, నోటిక్యాన్సర్, గర్భాశ ముఖద్వారా క్యాన్సర్ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సుజాత, నారిమని, డా.రాజేంద్ర, హేమలత సాయికుమార్, ఈ క్యాన్సర్ శిక్షణా కార్యక్రమం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించారు. కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ఓ, అర్బన్ ఎయన్ఎంలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాట కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి
: ఎమ్మెల్యే గోండు శంకర్

శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రన్న సంక్షేమ పాలన అందజేస్తారని శాసనసభ్యుడు గొండు శంకర్ అన్నారు. నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అయిదు సంక్షేమ పథకాలకు చంద్రబాబు తొలి సంతకాలు చేయడం పట్ల అయన హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు విశాఖ ఏ కాలనీలోని ఆయన కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన ఆయనకు అభినందించేందుకు శుక్రవారం వివిధ శాఖల అధికారులు, అనధికారులు, ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పోటెత్తారు. ఇప్పటికే రాష్ట్ర ఆస్తులను తనఖా పెట్టి వేలకోట్లు అప్పులు చేసిన జగన్మోహనరెడ్డి తాతల తండ్రుల ఆస్తుల హక్కు పత్రాలపై తన ముద్ర వేసుకుని ప్రజల ఆస్తులను దోచుకునేందుకు చేసిన సమగ్ర భూ యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) ను రద్దు చేస్తూ చేసిన చంద్రబాబు సంతకం ప్రజల హక్కులను కాపాడుతుందన్నారు. న్యాయవాదులు, ప్రజలు ఈ చట్టాన్ని వ్యతిరేకించినా జగన్ మొండిగా వ్యవహరించిన తీరుకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, ప్రజల హక్కులు కాపాడలేని వైసీపీకి ప్రతిపక్ష హోదాను కూడా కల్పించాలేదని శంకర్ పేర్కొన్నారు. ఇక చంద్రబాబు పేరు వినపడకూడదని అక్కసుతో చంద్రన్న ప్రవేశ పెట్టిన అన్నా కాంటీన్లను మూసివేసి జగన్ పేదల కడుపు కొట్టారని, చంద్రబాబు మానస పుత్రికల వంటి అన్న క్యాంటీన్లను పునరుద్దరించేందుకు చేసిన అయిదవ సంతకం రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చనుందన్నారు. వీటితో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని శంకర్ స్పష్టం చేసారు. మహిళా పక్షపాతి అయిన చంద్రన్న పాలనలో మహిళారాజ్యం అవతరించబోతోందని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలో ఫాస్ట్ టాగ్ పేరుతో అనధికారికంగా వసూళ్లు
-అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టండి
-జిల్లా ఆహార నియంత్రణాధికారి వెంకటరత్నం

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: జిల్లాలోని వివిధ షాపులకు వెళ్లి ఫాస్ట్ టాగ్ పేరుతో అనధికారికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని జిల్లా ఆహార నియంత్రణాధికారి కె. వెంకటరత్నం శుక్రవారం తెలిపారు. అలాంటి వారు మీ మీ షాపులకు వచ్చి ఫాస్ట్ టాగ్ పేరు చెప్పి డబ్బులు వసూళ్లు చేస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అనధికారికంగా వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలా వసూళ్లకు ఎవరైనా వస్తే తక్షణమే జిల్లా ఆహార నియంత్రణాధికారి కె. వెంకటరత్నం 91 97040 09989 కి ఫోన్ చేయవలసినదిగా తెలియజేశారు. ఇటీవల ఇలాంటి వస్తూళ్లు తమ దృష్టికి వచ్చిందని తక్షణమే చర్యలు తీసుకొని అరికట్టినట్లు చెప్పారు.

ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
-అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతా
-తెదేపా విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే బోనెల

పార్వతీపురం, జూన్ 14, మేజర్‌న్యూస్: గని విని ఎరుగని రీతిలో పార్వతీపురం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నిలిచిన తెలుగుదేశం పార్టీ బోనాల విజయ్ చంద్ర అను నాకు అఖండ మెజారిటీ ఇప్పించిన నియోజకవర్గ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తనపై అపార నమ్మకంతో కట్టబెట్టిన పదవీ బాధ్యతను పవిత్రంగా భావించి శ్రద్ధతో చిత్తశుద్ధితో ప్రజల ఆకాంక్షలు అవసరాలు నెరవేర్చడానికి పూర్తి కాలం విచ్చిస్తానని ముఖ్యంగా కార్యకర్తలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని ఏ క్షణంలో అవసరం ఉన్న నిస్సందేహంగా తనకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తన పర బేధం లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీ ఇచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో అభిమానులు కార్యకర్తలు నాయకులు శ్రేణులతో విజయోత్సవ సంబరాలను అట్టాసంగా జరుపుకున్నారు. ముందుగా నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన అభిమానులు నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చాలతో ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్రకు అభినందిస్తూ సత్కరించడం కనిపించింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం పార్వతీపురం మండలంలోని నర్సిపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యకర్తల భారీ ర్యాలీ నడుమ పార్వతీపురం చేరుకున్నారు అక్కడ పాత బస్టాండ్ కోళ్ల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుతనులతో విసిగి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని దీన్ని సవనియంగా స్వీకరిస్తూ బాధ్యతగా ముందుకు వెళ్తానని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో అణగారిన వర్గాల ప్రజలకు స్వేచ్ఛ వాయువులు వచ్చాయని ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఈ క్రమంలో నాయకులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించి మెరుగైన సమాజ స్థాపనకు విలువైన సూచనలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం మజ్జి వెంకటేష్ గొట్టాపు వెంకట్ నాయుడు ఇతర పార్టీ పెద్దలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా వీచిన గాలులు..
విరిగిన విద్యుత్ స్తంభాలు
పనులు చేపడుతున్న విద్యుత్ ఉద్యోగులు

బొబ్బిలి, జూన్ 14, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణంలో శుక్రవారం సాయంత్రం భారీగా వీచిన గాలులు వలన చెట్లు మరియు కొమ్మలు విద్యుత్ లైన్లు మీద పడుటవలన విద్యుత్ అంతరా యం కలిగింది. స్థంబాలు కూడా విరిగినవి. అందువలన కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడింది. విద్యుత్ స్తంభాలు పై చెట్టు కొమ్మలు పడడంతో వాటిని తొలగించే పనిలో సిబ్బంది ఉన్నారు. సకాలంలో విద్యుత్ సరఫరా ఇస్తామని ఎఇ తెలిపారు.

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్
సూపరింటెండెంట్‌గా డి. షకీలా

పిడుగుపాటుకు అస్వస్థతకు గురైన గిరిజనుడు

డుంబ్రిగుడ, జూన్ 14, మేజర్‌న్యూస్: మండలంలోని కితలంగి పంచాయ తీ పూల్ గుడలో శుక్రవారం పిడుగుపాటుకు గురై ఓ గిరిజనుడు అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకుల కథనం ప్రకారం. పూల్ గుడ, గ్రామానికి చెందిన తాంగుల బాబురావు అనే గిరిజనుడు తమ నివాస గృహానికి అనుకొని ఉన్న పశువుల శాలలో నిలబడి ఉండగా శుక్రవారం మధ్యాహ్నం పిడుగు పడింది. ఈ శబ్దానికి గురైన అతను కోమలోకి వెళ్ళాడు. కుటుంబీకులు అతనిని వెంటనే డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అరకులోయ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ఆయనకు ప్రస్తుతం వైద్య సేవలు అందిస్తున్నారు.

ఘనంగా ప్రపంచ రక్త దాన దినోత్సవం

పాడేరు, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్త దాన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం రింతాడ గ్రామంలో ఘనంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని సభ్యులు పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 48 యూనిట్లు రక్తాన్ని సేకరించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డా.కృష్ణారావు, జిల్లా కోఆర్డినేటర్ డా.దిలీప్ కుమార్ వైద్య సిబ్బంది అప్పారావు, వెంకట్, సతీష్,చిన్ని, దిలీప్, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ లోహితాష్ తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ విజేతలను అభినందించిన డి.ఎస్.పి మోహన్

నర్సీపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ లో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ వరకు జరిగిన స్కేటింగ్ పోటీలలో విజేతలైన నర్సీపట్నంకు చెందిన కే సాత్విక్ , జి మాన్విత లను డిఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్పి జి ఆర్ ఆర్ మోహన్ అభినందించారు. నేషనల్ ర్యాంకింగ్ ఓపెన్ ఛాంపియన్షిప్ స్కేటింగ్ పోటీలలో నర్సీపట్నం నుండి 20 మంది చిన్నారులు పాల్గొనగా ఇద్దరికి పతకాలు వరించాయని నర్సీపట్నం స్కేటింగ్ అసోసియేషన్ చైర్మన్ వెలగా నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మోహన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి, జాతీయస్థాయి స్కేటింగ్ లో నర్సీపట్నం పేరు నిలబెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

గంటా శారద హెల్పింగ్ హాండ్స్ తరుపున మెడికల్ ఖర్చులకు ఆర్థిక సహాయం

భీమునిపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు గెలిచిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఎలక్షన్ ప్రచారం లో భాగము గా ఇచ్చిన మాట ప్రకారం నిరుపమ అలాగే మాలతి ఇచ్చిన మాట ప్రకారం యాక్సిడెంట్ అయి నడవలేని పరిస్థితిలో ఉన్న పెద్ద నాగమయ్యపాలెం పంచాయితీ, చిన్న నాగమయ్యపాలెం గ్రామంలో ఉండే బొడ్డు దుర్గయ్య భార్య మసేనమ్మ కూతురు బాధితురాలు ఎర్రమ్మ కి 10,000 రూపాయలు గంటా శారద హెల్పింగ్ హేండ్స్ అధ్యక్షులు శ్రీమతి గంటా శారదమ్మ 10,000/- నగదు రూపంలో టీడీపీ పార్టీ మరియు జనసేన పార్టీ 2వ వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు శంకర్ రెడ్డి మరియు, బొడ్డు రాజు ,నాగేశ్వర్ రావు, శేషు, నరసింగ్, రాజు చేతుల మీదుగా ఆధించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులుకి హాస్పిటల్ లో కావలిసిన చికిత్స చేయిస్తాం అని హామీ ఇచ్చారు.

రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనిల్ నీరుకొండ హాస్పిటల్‌లో రక్తదానం

తగరపువలస, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనిల్ నీరుకొండ హాస్పిటల్ రక్త నిధి కేంద్రంలో శుక్రవారం రక్తదాన కార్యక్రమం జరిగింది. 51 మంది రక్తదాతలు రక్తదాన సేవలందించారు. ఈ కార్యక్రమం లోఅనిల్ నీరుకొండ విద్యాసంస్థల సీఈవో డాక్టర్ చంద్రశేఖర రెడ్డి, ఎన్నారై మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ పివి సుధాకర్, అనిల్ నీరుకొండ హాస్పిటల్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమాదేవి, పెథాలజీ విభాగాధిపతి డాక్టర్ భాగ్యలక్ష్మి, రక్త నిధి కేంద్రం ప్రొఫెసర్ డాక్టర్ మల్లాది శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలోని 1000కి పైగా పడకలతో ఆధునిక వసతులతో వివిధ వైద్య నిపుణులతో సేవలందిస్తున్నామని, ఈ సేవలను మరింత విస్తృత పరిచి స్థానిక ప్రజలకు మరింత చేరువవుతామని తెలిపారు. డాక్టర్ శర్మ మాట్లాడుతూరక్త నిధి కేంద్రం పనిచేయడానికి రక్తదాతల సేవలు ఎంతో కీలకమనీ, ఈ సందర్భంగా రక్తదాతలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ,అందరికీ డోనర్ సర్టిఫికెట్స్ మంజూరు చేశారు.

హామీ నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చోడవరం కోర్టు బార్ అసోసియేషన్ హర్షం

చోడవరం, జూన్ 14, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు , రెండవ ప్రాధాన్యత అంశం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంపై చోడవరం కోర్టు బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం బార్ సభ్యులు, న్యాయవాదులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు లోప భూయిష్టంగా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడంతో అప్పటి ప్రతిపక్ష పార్టీ టిడిపి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యాక్ట్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై సంతకం పెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగాముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొల్లి శ్రీనివాసరావు, స్టేట్ లీగల్ సెల్ కార్యదర్శి గూనూరు లక్ష్మీనారాయణ, అల్లు గిరిధర్, ఆర్ ఎస్పీ నాయుడు, చీపురుపల్లి సూర్యనారాయణ, కామిరెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దులో న్యాయవాదులదే కీలక పాత్ర

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

నర్సీపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకం చేశారంటే దానికి గత ప్రభుత్వంలో న్యాయవాదులు ఆందోళన చేయడం కీలకమని చెప్పవచ్చని, న్యాయవాదులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించడంలో ప్రముఖ పాత్ర పోషించారని టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసినందుకు కృతజ్ఞతగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహానికి న్యాయవాదులు పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతకాయల విజయ్ హాజరయ్యారు. 120 రోజులకు పైబడి తాము చేసిన ఆందోళనకు ప్రతిఫలం దక్కిందని న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు తిరిగి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించగలిగామని న్యాయవాదులు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ, ప్రజల భూములను దోచేయాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయడంతో రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.యాక్ట్ రద్దు చేయడంలో న్యాయవాదులు తమ ఆందోళనలతో ప్రజలను చైతన్యం చేయడం లో ముఖ్యపాత్ర పోషించారన్నారు. రాజకీయ నాయకుల కన్నా న్యాయవాదుల పాత్ర ఎక్కువగా ప్రభావం చూపిందన్నారు. విధులను విడిచిపెట్టి అలుపెరుగని ఆందోళన నడిపించిన న్యాయవాదులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ వల్లనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు జరిగిందనే కృతజ్ఞతతో పార్టీలకతీతంగా న్యాయవాదులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ, కార్యదర్శి లోకా లోవరాజు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొక్కు నూరి నరసింహం, చింతల ప్రకాష్, గంగాధర ప్రభు, పొక్కునూరి నాగేశ్వరరావు, అనిమిరెడ్డి గోవిందరావు, కామిరెడ్డి సత్యనారాయణ, కామిరెడ్డి అప్పలనాయుడు, సుర్ల కన్నయ్య నాయుడు, కోసూరి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో అక్రమాలకు అడ్డుకట్ట

ది వైజాగ్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో జరుగుతున్న అనధికారిక కార్యకలాపాల నిర్మూలనకు ది వైజాగ్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (2022) పని చేస్తోందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ సురేంద్రరావు, కే నూకేష్ తెలిపారు. అక్కయ్యపాలెంలోని అసోసియేషన్ సిటీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అసోసియేషన్ 2022లో ప్రారంభం అయ్యిందని, దీని ముఖ్య ఉద్దేశం కొంత మంది ప్యాకర్స్ అండ్ మూవర్స్ ముసుగులో కొన్నిరకాల అనధికారిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిపై నోటీసులు జారీ చేశామని, వీటిని నిలువరించే నేపథ్యంలో చర్చించి అసోసియేషన్ ఏర్పాటు చేశామని వివరించారు. అసోసియేషన్ సభ్యుల ద్వారా ప్యాకర్స్ అండ్ మూవర్స్ సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం చాలా మంది ఎలాంటి అనుభవం లేకున్నా ప్యాకర్స్ అండ్ మూవర్స్ పనులు చేస్తూ ప్రజలను కొంతమేర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇది తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇంటి సామాన్లు రవాణా చేసుకోవాలని సూచించారు. తద్వారా అనధికార వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయడంలో అసోసియేషన్ వారికి సహకరించేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు 9949124137 ఫోన్లో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డేటి సత్తిబాబు, కోరుబిల్లి ఈశ్వరరావు, కోశాధికారులు సిహెచ్ శ్రీకాంత్, ప్రమోద్ రెడ్డి, సతీష్, అదనపు కార్యదర్శులు రవీంద్ర నాయర్, ఇల్లా రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ తో పోరాడి జయించిన విజేతలకు అభినందనలు

అపోలో ఆసుపత్రి వైద్య నిపుణులు

ఆరిలోవ, జూన్ 14, మేజర్‌న్యూస్: అపోలో క్యాన్సర్ సెంటర్, ఆరిలోవ, విశాఖపట్నంలో, "ట్రైంఫ్ టుగెదర్, ఎ సెలబ్రేషన్ ఆఫ్ క్యాన్సర్ సర్వైవర్స్" విశేషమైన కార్యక్రమాన్ని శుక్రవారం అపోలో ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ కు వ్యతిరేకంగా పోరాడి జయించిన విజేతలు, వారి కుటుంబాలను గౌరవించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందని అన్నారు. ముఖ్యఅతిథిగా అపోలో క్యాన్సర్ సెంటర్ గౌరవ వైద్యనిపుణులు సి ఓ ఓ రామ్ చంద్ర , విశిష్ట అతిథిగా విశాఖ డిసిపి క్రైం పి. వెంకటరత్నం పాల్గొన్నారు. క్యాన్సర్ కు వ్యతిరేకంగా పోరాడి జయించిన విజేతలు ను అభినందించారు. సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డితో పాటు సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్ క్యాన్సర్ కు వ్యతిరేకంగా పోరాడి జయించిన విజేతలు వారి అద్భుతమైన ప్రయాణాన్ని అభినందిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారితో పాటు సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. చంద్రకళ్యాణ్, రేడియేషన్ డాక్టర్ ఆదిత్య నారాయణ్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ వెంట్రపాటి, రేడియేషన్ డాక్టర్ జయశ్రీ కూన కూడా ప్రసంగిస్తూ, దృఢమైన ఆశయం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సూపరింటెండెంట్ డాక్టర్ బాలకృష్ణ కార్పొరేట్ రిలేషన్స్ డీజీఎం విజయసారథి, ఆంకో హెచ్ఓ డి సత్య తదితరులు పాల్గొన్నారు.

ఎవరైతే నాకేంటి..?

- అధికారుల మాట భేఖాతర్! -కానరాని సచివాలయం ప్లానింగ్ అధికారి -అక్రమ నిర్మాణదారులకు అండగా యంత్రాంగం -లక్షలాది రూపాయలను అర్జిస్తున్న డబ్ల్యూ పి ఆర్ ఎస్

గాజువాక, జూన్ 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 75 వ వార్డు పరిధిలో ఉన్న పాత అయ్యన్నపాలెం సచివాలయం ప్లానింగ్ అధికారిని ఉమా స్వాతి ఎవరి మాట వినకుండా అక్రమ ఆర్జనే ధ్యేయం గా వార్డులో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు. జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ), టిపిఓ ఎంత చెప్పినప్పటికీ ఆమె మాత్రం ఎవరి మాట వినకుండా లక్షలాది రూపాయలు కూడా పెట్టుకోవాలని ధ్యేయంతో అక్రమ అనుమతి లేని నిర్మాణదారుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలను దగ్గరుండి కట్టిస్తున్నారు. జీవీఎంసీ 75 వ వార్డు పరిధిలోనున్న అన్ని సచివాలయాల ప్లానింగ్ అధికారులు తమ ఇష్టారాజ్యంతో అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పెడుతున్నారు. అక్రమ అనుమతులు నిర్మాణాల వివరణ కోసం సదరు జీవీఎంసీ ఉన్నతాధికారులు సచివాలయం ప్లానింగ్ అధికారులను ప్రశ్నించడానికి ఫోన్లు చేస్తున్నప్పటికీ వారి ఫోన్ల సైతం ఎత్తకుండా జవాబు చెప్పకుండా జీవీఎంసీ కార్యాలయానికి కూడా రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులను ప్రశ్నించినప్పటికీ సదరు ప్లానింగ్ అధికారిని అసలు పట్టించుకోవడంలేదని , జీవీఎంసీ కి రావడంలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులు సదరు సచివాలయం ప్లానింగ్ అధికారినిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభాస్ కల్కి సినిమాలో సియట్ రోబోటిక్ వాహనం బుజ్జి



అక్కయ్యపాలెం, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రభాస్ నటించిన ' కల్కి 2898 ఏడి సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం ' బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృద్ధి చేయడానికి, ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు సియట్ స్పెషాలిటీ ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సియట్ యొక్క అత్యాధునిక సాంకేతికతను వెల్లడిస్తుంది. మొబిలిటీ యొక్క భవిష్యత్తును ముందుకు నడపడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ' కల్కి 2898 ఏ డి. ఈ చిత్రంలో ప్రభాస్, దీపికా పదుకొణె, తోబాటు ఇండియా స్టార్స్ అయిన అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ సహా ఆకట్టుకునే తారాగణం నటించారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, జూన్ 14, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు లో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు పొందడానికి ప్రభుత్వా డిగ్రీ కళాశాల పాడేరులో తేదీ: 18.6.2024 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు జరుగునని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలియజేశారు. కోర్సు వివరములు : బిఎ హిస్టరీ ఆనర్స్ బిఎ పొలిటికల్ సైన్స్ ఆనర్స్ బి ఎ స్పెషల్ తెలుగు ఆనర్స్ బిఏ స్పెషల్ ఇంగ్లీష్ ఆనర్స్ బీకాం జనరల్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్ సైన్స్ విభాగంలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ బీఎస్సీ ఫిజికల్ సైన్స్ ఆనర్స్ బీఎస్సీ కెమిస్ట్రీ ఆనర్స్ బిఎస్సి బాటనీ ఆనర్స్ బిఎస్సి జువాలజీ ఈ గ్రూపులన్నీ కళాశాలలో అందుబాటు లో ఉన్నాయని అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.ఎన్ రాసుల్ తెలియజేశారు. అడ్మిషన్లు పొందడానికి ఎటువంటి సందేహాలు ఉన్న కళాశాల ఆఫీసులో సంప్రదించగలరని తెలిపారు.

17నుండి శ్రీ సాగర్ దుర్గమ్మ అమ్మవారి మహోత్సవం

వాసుపల్లికి ఆహ్వానం పలికిన ఉత్సవ కమిటీ

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 29వార్డులో గల బీచ్ రోడ్డు వెంకటేశ్వర నగర్ కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ సాగర్ దుర్గమ్మ అమ్మవారి వార్షిక పండుగ మహోత్సవానికి వాసుపల్లి గణేష్ కుమార్ రావాలని కమిటీ సభ్యులు కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. శుక్రవారము ఆశీల మెట్ట పార్టీ కార్యాలయంలో 29వార్డు వైసిపి అధ్యక్షుడు పీతలవాసు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ వాసుపల్లి ను కలిసి గౌరవప్రదంగా సత్కరించి ముఖ్య అతిథిగా రావాలని కోరారు. ఈ నెల 17 18 19 తేదీల్లో మూడు రోజులపాటు జాతర అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ సాగర్ దుర్గమ్మ వారి ఆలయ సేవా సంక్షేమ సంఘం ప్రతినిధులు బీచ్ రమణ,. రాజా (భవాని), చిదం రాము(బీచ్) మజ్జీ శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీపై తొలి సంతకం హర్షణీయం

విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్: చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై చేయడాన్ని హర్షిస్తూ ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ద్వారకా నగర్ లో గల పౌర గ్రంధాలయం వద్ద ఏపీ నిరుద్యోగ పోరాట సమితి, టీఎన్ ఎస్ ఎఫ్ ల ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మర్రివేముల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఐదేళ్ళ నుంచి ఎదురు చూస్తున్నామని, ఎన్నికల స్టంట్‌లో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం అరకొరగా 6 వేల పోస్టులు భర్తీకి జగన్ నోటిఫికేషన్ విడుదల చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకున్న చంద్రబాబు అధికారంలోకి రాగానే భారీ డీఎస్సీని విడుదల చేయడానికి తొలి సంతకం చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో సచివాలయాల ఉద్యోగాలు తప్పితే జగన్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ప్రకటించడంతో నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కె.రూప, టీఎన్ ఎస్ ఎఫ్ నాయకులు ప్రదీప్, నిరుద్యోగ పోరాట సమితి విశాఖ జిల్లా నాయకులు సేనాపతి సన్యాసినాయుడు, దన్నాన సత్యనారాయణ, వియ్యపు ఎర్రాజి, రుసుం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నేడు పరవాడలో ఎమ్మెల్యే పంచకర్ల సమావేశం

పరవాడ, జూన్ 14, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యేగా ఎన్నికైన రమేష్ బాబు పరవాడ మండలం కుటమి నాయకులు కార్యకర్తలతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగుడు రామ గోవింద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన పరవాడలో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పంచకర్ల గెలుపుకు కారణమైన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

భారీ వర్షాలతో రోడ్లపై మురుగు నీరు

పారిశుద్ధ్య కార్మికులుతో చేపట్టిన పనులు

బొబ్బిలి, జూన్ 14, మేజర్‌న్యూస్: బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం వలన పట్టణ పరిధిలో రోడ్ల పై మురుగు నీరు నిలిచింది. ఈ మేరకు శుక్రవారం పట్టణం లో గల పూల్ బాగ్, బ్యాంక్ కాలనీ, మేదరబంద మరియు వివిధ ప్రాంతాలలో కల్వర్టుల వద్ద కాలువ నీరు పేరుకుపోయింది.ఈ విషయం తెలుసుకుని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు పారిశుద్ధ్య సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి పరిశీలించారు. తక్షణమే పనులు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

అధిక ఫీజులు బుక్స్ అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు జారీ

ఎంఈఓ తలుపులు

నర్సీపట్నం అర్బన్, జూన్ 14, మేజర్‌న్యూస్: నర్సీపట్నంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేటు పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ పేరుతో అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని దానిని అరికట్టాలని విద్యార్థి యూనియన్ నాయకులు ధర్నాలో నిర్వహించి ఆర్డిఓ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరగా దానికి స్పందించిన మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సిహెచ్ తలుపులు నర్సీపట్నం టౌన్ లో ప్రముఖ ప్రైవేటు పాఠశాలల్లో మేనేజ్మెంట్ లు అధిక ఫీజులు మరియు బుక్స్, యూనిఫామ్స్ అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థుల విద్య పేరుతో అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని కంప్లయింట్ మరియు న్యూస్ పేపర్ వచ్చిన వార్తకు స్పందించి సిహెచ్ తలుపులు ఎంఈఓ 1 %ఉ% స్టాఫ్ ప్రైవేట్ పాఠశాలలకు విజిట్ చేసి (శ్రీ విద్యాంజలీ హై స్కూల్, అమరావతి హై స్కూల్, నారాయణ హై స్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, నలంద హై స్కూల్) సో కాజు నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ షరతులకు లోబడి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు పాఠశాలలలో బుక్స్ యూనిఫార్మ్ అధిక ఫీజులు వసూలు చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ ప్రైవేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫాం, షూస్, ఇతర వస్తువులు అమ్మరాదని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చిరిస్తున్నాము. మీరు అందరూ దీనిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పునరావృతం కాకుండా చూసుకోవాలి. లేదా పై అధికార్లకు నివేదికలు పంపి తగు చర్యలు కు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థి కిట్ లను పంపిణీ చేసిన ఎంఈఓ నర్సీపట్నం అర్బన్ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన విద్యార్థి కిట్లను ఎంఈఓ తలుపులు పాఠశాలలకు పంపిణీ చేశారు. ప్రభుత్వము మంజూరు చేసిన బుక్స్ యూనిఫామ్స్ షూస్ వంటి కిట్ లను ఉపాధ్యాయులకు అందజేశారు.

పంచాయతీల్లో ముమ్మరంగా పారిశుధ్యం పనులు

-పరిశీలించిన ఈ ఓ పి ఆర్ డి గోపాలరావు, సర్పంచ్ బొత్స అప్పడు

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలో రెండవ విడత పారిశుధ్యం పనులు చేపట్టడంతో పాటు దోమల నివారణ మందును పిచికారి చేస్తున్నారు. ఈ మేరకు రావివలస గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతోందని గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావులు తెలిపారు. రావివలస గ్రామ పంచాయతీలో చేపడుతున్న పారిశుధ్యం పనులను మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు పరిశీలించారు. మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లోని పక్కాకాలువల్లో పూడికలు తొలగింపు పనులతో పాటు గ్రామపంచాయతీల శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేశామని ఈ ఓ పి ఆర్ డి పేర్కొన్నారు.

సాలూరులో భారీ వర్షం ఈదురు గాలులకు కూలిన చెట్లు ట్రాఫిక్ అంతరాయం

సాలూరు, జూన్ 14, మేజర్‌న్యూస్: సాలూరు పట్టణం లో శుక్రవారం మధ్యా హ్నం కురిసిన భారీ వర్షానికి చెట్లు కొమ్మలు విద్యుత్ స్తంభాలు విరిగి ట్రాఫిక్ అంతరాయం జరిగింది మెయిన్ రోడ్డు జాతీయ రహదారి గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదురుగా విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో ట్రాఫిక్ గంట సమయం అంతరాయం కలిగింది వాహనాలు ఎక్కడ అక్కడ నిలిచిపోయాయి విద్యుత్ శాఖ మున్సిపల్ ఉద్యోగులు పోలీస్ శాఖ అధికారులు స్పందించి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మెయిన్ రోడ్ లో విరిగిన చెట్లు కొమ్మలను తొలగించి ట్రాఫిక్ కంట్రోల్ చేసి వాహనాలకు దారి ఏర్పాటు చేశారు మధ్యాహ్నము నుండి సాయంత్రం వరకు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది రుతుపవనాలు కారణంగా భారీ వర్షం పడడంతో రైతులకు మొక్కజొన్న పత్తి పంటలకు అనుకూలమైన వాతావరణం కలిగింది రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఖరీఫ్ రైతులు విత్తనాలు నాటడానికి అనుకూలమైన వాతావరణం.

నేడు డయల్ యువర్ ఆర్టీసీడీఎం

విజయనగరం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: విజయనగరం స్థానిక ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఆర్టిసి డిపో మేనేజర్ జె. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై డిపో మేనేజర్ 9959225620, ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

అరకులోయలో పిడుగుల బీభత్సం

తృటిలో తప్పిన పెను ప్రమాదం

అరకులోయ, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో శుక్రవారం పిడుగులు బీభత్సం సృష్టించాయి. భీకర శబ్దంతో మిట్ట మధ్యాహ్నం హఠాత్తుగా పిడుగులు పడడంతో స్థానికులు భయాందోళన చెంది పరుగులు తీశారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ప్రాణభీతితో తలదాచుకునేందుకు పరుగులు తీసి ఆశ్రమ పాఠశాల భవనాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అరకులోయ పర్యాటక కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా వర్షం కురుస్తున్న సమయంలో ఒక్కసారిగా స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల ఆవరణలోని చెట్లపై పిడుగులు పడ్డాయి. ఆశ్రమోన్నత పాఠశాల ఆవరణలో పిడుగులు పడడంతో నీలగిరి, పనస, మామిడి చెట్లు విరిగిపడి నేలకోరిగాయి. నీలగిరి చెట్లపై పిడుగులు పడడంతో ఆ చెట్లు రెండుగా చీలిపోయాయి. పిడుగుల మంట ధాటికి కాలిపోయిన 2 నీలగిరి చెట్లు ఎర్రబడి దర్శనమిస్తున్నాయి.పిడుగులు పడిన సమయంలో స్థానిక గిరిజన సంక్షేమశాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు పాఠశాల భవనాల ఆరుబయట ఆటలాడుకుంటూ భయాందోళనకు గురై పరుగులు తీశారు. పాఠశాల సమీపంలోని మార్గం గుండా కాలినడకన వెళుతున్న గిరిజనులు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు సైతం పిడుగుల శబ్దాన్ని తట్టుకోలేక తమ చేతుల్లో ఉన్న గొడుగులను పట్టుకుని ఆ చుట్టుపక్కల ఉన్న ఇళ్లల్లో తలదాచుకొని ప్రమాదం నుంచి తప్పించుకుని తమ ప్రాణాలను కాపాడుకున్నారు. ఏమరపాటుతో ఉన్నట్టయితే అనేక మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, గిరిజనుల ప్రాణాలకు ముప్పు ఏర్పడి ఉండేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఏదిఏమైతే నప్పటికీ పిడుగులు సృష్టించిన బీభత్సం తో కాలిపోయి చీలిపోయిన నీలగిరి చెట్లను తిలకించేందుకు స్థానికులు తరలి వెళ్తుండడం కనిపించింది. వారపు సంత రోజు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, వరద నీరు రహదారుల పైనుంచి ప్రవహించింది. దీంతో వారపు సంతకు వచ్చిన వ్యాపారులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు.

దోమలువృద్ధి చెందే ప్రదేశాలను నిర్మూలించాలి

-మండల ఇన్చార్జి ఎంపీడీవో అర్జునరావు వెల్లడి
-బోరుబావుల సమీపంలో నీరు నిలువ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాలి

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను నిర్మూలించడం డ్రైడే తోనే సాధ్యమని ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాలి అర్జునరావు అన్నారు. ఈమేరకు పెద్దూరు, రావుపల్లి , గ్రామ పంచాయతీల్లో చేపట్టిన డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఇంచార్జ్ ఎం పీ డీ వో అర్జునరావు మాట్లాడుతూ ప్రతీ ఇంటివద్ద చెత్త తొట్టెను వినియోగించేలా చర్యలు చేపట్టా లని పంచాయతీ కార్యదర్శులు బిడ్డిక సుభద్ర, బలగ వెంకట సాయికృష్ణలకు సూచించారు. అదేవిధంగా ఇంటి ఆవాసాలలో మరియు కాలువల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే అక్కడ దోమలు వృద్ధి చెందుతాయని, వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలు, పలురోగాలు ప్రబలుతాయని, ఈమేరకు ఆనీటి నిల్వలను గుర్తించి దోమల వృద్ధిని నిర్మూలించడమే ధ్యేయంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం ప్రతీ శుక్రవారం సిబ్బంది సమ న్వయంతో చేపట్టడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో పెద్దూరు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు , వైద్య సిబ్బంది ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గొంతువాపు వ్యాధి నిరోధక టీకాలు

-ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్

-ఉల్లిభద్ర గ్రామంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: పశువులకు గొంతువాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడించారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో పశువులకు గొంతువాపు నివారణకు సంబం ధించి టీకాలను వేశారు. ఈమేరకు రైతు భరోసా కేంద్రం పశువైద్య సిబ్బంది నిమ్మల శశికళ ఆధ్వ ర్యంలో జబ్బవాపు నివారణకు సంబంధించిన టీకాలను పశువులకు వేశారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పశువుల్లో వచ్చే గొంతువాపు వ్యాధి నివారణకు విధిగా రైతులు టీకాలను వేయించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వర్షాకాలం సీజన్లో పశువులకు పలు రకాల వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. మూగ జీవాలకు ఎటువంటి వ్యాధులు ప్రబలిన పశు వైద్య కేంద్రాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని కోరారు.

శాసనసభ్యులు కళా వెంకట్రావుకి మంత్రి పదవి ఇవ్వాలి

ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి

గుర్ల, జూన్ 14, మేజర్‌న్యూస్: చీపురుపల్లి శాసనసభ్యులు సీనియర్ నాయకులు కిమిడి కళా వెంకట్రావు కు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించకపోవడం బాధాకరమైన విషయం అని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షు లు, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. ఈరోజు ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, ఉత్తరాంధ్ర బీసీ వర్గాలకు అత్యంత చేరువుగా ఉండి, ప్రతి ఒక్కరు కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, ఉత్తరాంధ్ర జిల్లాలకు పెద్ద దిక్కైన మాజీ మంత్రి చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కు మంత్రి పదవి లభించకపోవడం విచారించదగ్గ విషయమని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అతిపెద్ద సామాజిక వర్గమైన తూర్పుకాపులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నాయకులు కళా వెంకట్రావని,, ఐదు దశాబ్దాలుగా రాజకీయాలలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని, లక్షలాది మందికి సహా యం చేస్తూ బలమైన సామాజిక వర్గానికి మార్గదర్శకులుగా ఉన్న కళా వెంకట్రావుకు సముచిత స్థానాన్ని కల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన గజపతినగరం శాసనసభ్యులు కొండపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి తగ్గడం హర్షనీయమని పేర్కొంటూ, తూర్పు కాపు సామాజికవర్గంలో ఎవరో ఒకరికి మంత్రి పదవి ఇచ్చి తూర్పుకాపురులందరికీ న్యాయం జరిగిందని అభిప్రాయపడడం సరికాదన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తన అనుభవంతో పార్టీని ఆదుకున్నారని, 2023 లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఘనవిజయానికి ఉత్తరాంధ్రలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘనవిజయానికి ముఖ్య భూములకు పోషించిన కళా వెంకట్రావుకు పార్టీ పెద్దలు పునరాలోచన చేసి సముచిత స్థానాన్ని కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. . ఉత్తరాంధ ప్రజలకు ప్రాతినిధ్య వహించే సీనియర్ నాయకుడైన కళా వెంకటరావు కు సముచిత స్థానం కల్పించలేనట్లయితే ఇటు పార్టీ అటు ప్రభుత్వం కూడా ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మరియు బీసీ వర్గాలకు దూరమయ్యే పరిస్థితి ఉటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో చీకటి రాజ్యం పోయి రామరాజ్యం వచ్చింది

టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: వైసిపి పరిపాలనలో రాష్ట్రంలో అన్యాయాలు అక్రమాలతో చీకటి రాజ్యం నడిచిందని చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,నరేంద్ర మోడీ కూటమి నేతృత్వంలో ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి నేడు రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొచ్చారని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ,అన్న క్యాంటీన్,ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,సామాజిక పెన్షన్లు,విద్యార్థుల నైపుణ్య గణన ఇలా ఐదు కీలక హామీలకు సంబంధించిన ఫైళ్ల పై సంతకం చేశారని దీంతో ఆయా పథకాల లబ్ధిదారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారని అన్నారు.అలాగే మిగతా ఎన్నికల హామీలు కూడా దశలా వారీగా అమలు జరుగుతాయని తెలిపారు.మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నియోజవర్గం తో పాటు రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,కంకిపాటి వెంకటేశ్వరరావు,యాళ్ళ వరహాల బాబు,మజ్జురి నారాయణరావు,బొంది కాశీ విశ్వనాథ్,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,నారపురెడ్డి పద్మా,వేములపూడి అప్పారావు,గొల్లపల్లి నాగు,బోడపాటి శ్రీను,దువ్వు శ్రీనివాస్,ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు హర్షణీయం

జనసేన వీర మహిళ నారపురెడ్డి పద్మ

పాయకరావుపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం రైతులను దగా చేసి వారి భూముల పై ఎటువంటి హక్కు లేకుండా కుట్రపూరితంగా అమలు చేయాలనుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయటం హర్షనీయమని పాయకరావుపేట పట్టణానికి చెందిన జనసేన వీర మహిళ నారపురెడ్డి పద్మ పేర్కొన్నారు.ఈ యాక్ట్ అమల్లోకి వస్తే రైతులు చాలా ఇబ్బంది పడతారని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే చంద్రబాబు నాయుడు రైతులకు ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఫైల్ పై రెండో సంతకం చేశారని రైతులు జీవితాంతం రుణపడి ఉంటారని,ఇది రైతుల ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు.

డిఎస్సీ నోటిఫికేషన్‌పై వైకాపా రాద్ధంతం తగదు

సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి

సారవకోట/నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్: అవగాహన అర్హత లేని విమర్శ డిఎస్సీ పోస్టులు 25 వేలు అని చెప్పి 16,347 పోస్టుల భర్తీని మెగా డిఎస్సీ కాదని విమర్శలు అర్థరహితమని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ విమర్శించారు.2022 ముందు ఎక్కువ పోస్టులు ఖాళీ ఉన్న మాట వాస్తవం అయితే జీవో 117 (బడుల విలీనం) తర్వాత తగ్గాయని ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం అ ఖాళీలే ఇపుడు భర్తీ చేయటం జరుగుతుందిని మళ్ళీ ఆ 117 జీవో రద్దు చేస్తే మా చంద్ర బాబు చేయాలి బడుల సంఖ్య పెరుగుతుంది ఖాళీలు పెరుగుతాయన్నారు.తదుపరి మరో డిఎస్సీ ఇవ్వొచ్చన్నారు. జీవో తెచ్చి విలీనం చేసింది జగన్ సర్కార్ కదా...!!! ఉమ్మడి ఏపీ, నవ్యంధ్రప్రదేశ్ లలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు 9 డిఎస్సీ ల ద్వారా 2,32,179 ఉపాధ్యాయ పోస్టులను నియామకం చేయయటం వాస్తవం కదా..! ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చేక జనవరిలో నోటిఫికేషన్ అని చెప్పతామే కాకుండా ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఒక్క డిఎస్సీ నిర్వహించని వైకాపాకు మా ప్రభుత్వాన్ని విమర్శించే అర్హతే లేదని అన్ని వర్గాలు వారు ఇప్పటికే ప్రతిపక్ష హోదా లేకుండా సరైన తీర్పు ఇచ్చారని ఇప్పటికైనా వైకాపా నాయకులు,అనుకుల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, సోషల్ మీడియా బ్యాచ్ జ్ఞానోదయం తెచ్చుకొని నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలే కానీ చమకబారు విమర్శలు చేయటం మంచి పద్ధతి కాదని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు తేవాలి

-పార్వతీపురం మన్యం జిల్లా డిఈవో పగడాలమ్మ
-ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందజేసిన డిఈవో పగడాలమ్మ

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఈ మేరకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారిని జి పగడాలమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను పరిశీలించిన అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఇఓ పగడాలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు, తదితర వాటిని అందజేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వండి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి (2)కె కొండలరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ జగదీశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన దేవస్థానం సిబ్బంది

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులుగా ఎన్నికైన తోయక జగదీశ్వరిని తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల కార్యనిర్వా హణాధికారి వివి సూర్యనారా యణతోపాటు, పలు ఆలయాల సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు తోటపల్లి దేవస్థానం కార్యనిర్వా హణాధికారి వి వి సూర్యనారాయణతోపాటు, శంబర శ్రీపోలమాంబ అమ్మవారి దేవస్థానం సిబ్బంది మరిశర్ల బలరాంనాయుడు, తదితరులు ఎమ్మెల్యే జగదీశ్వరిని మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఎమ్మెల్యే జగదీశ్వరికి పుష్ప గుచ్చాలు అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు, శ్రీకోదండరామస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే జగదీశ్వరిని ఈ వో సూర్యనారాయణ కోరారు.

మంత్రి సంధ్యారాణి అపూర్వ స్వాగతం విజయోత్సవ ర్యాలీ

సాలూరు, జూన్ 14, మేజర్‌న్యూస్: గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సాలూరు పట్టణానికి వచ్చిన సందర్భంగా అభిమానులు సాలూరు ముత్యాలమ్మ గుడి వద్ద స్వాగతం పలికారు ముందుగా మంత్రి అమ్మవారిని దర్శనం చేసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు డిగ్రీ డిగ్రీ కళాశాల నుండి డీలక్స్ సెంటర్ చిన్న బజార్ సెంటర్ మెయిన్ రోడ్డు మీదగా కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు కార్యకర్తలు బాణ సంచారన్ కార్యకర్తలు ఆనందంగా విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు మధ్యాహ్నము నుండి సాయంత్రం వరకు సాలూరు పట్టణంలో భారీ వర్షం ఈదురు గాలులు వచ్చేనా లెక్కచేయకుండా కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీకు అధిక సంఖ్యలో హాజరయ్యారు సాలూరు పాచిపెంట మక్కువ మెంటాడ మండలాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు మహిళలు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు పాచిపెంట మండల టిడిపి అధ్యక్షులు ప్రసాద్ బాబు సాలూరు టిడిపి మండల అధ్యక్షులు ఆముదాల పరమేష్ పట్టణ అధ్యక్షులు నమ్మాలి తిరుపతిరావు మెంటాడ మండల అధ్యక్షులు పాలమూరు వెంకటి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం
సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విజయనగరం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విజయదుర్గ యూత్ సొసైటీ, విజయనగరం యూత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాల సహకారంతో స్థానిక విజయ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 32 మంది యువతి యువకులు రక్తదానం చేయడం జరిగింది వారికి రక్తదానం గురించి అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్ దుర్గా యూత్ సొసైటీ చైర్మన్ కేశవపట్నం చంద్రిక, విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ రావు, చెన్నారావు మాస్టర్, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఘన సన్మానం చేయడం జరిగింది.

నేటి నుండి 30 వరకు
మలబార్ గోల్డ్, డైమండ్స్‌లో చైస్ మేళా

విజయనగరం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రముఖ అంతర్జాతీయ ఆభరణాల వ్యాపార సంస్థ అయిన మలబార్ గోల్డ్, డైమండ్స్, జూన్ 14 నుండి 30వ తేదీ వరకు వైజాగ్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం షోరూముల్లో చైన్ మేళాను నిర్వహిస్తున్నమని విజయనగరం స్టోర్ హెడ్ జుమ్రూత్ రెహ్మాన్, షో రూం మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినియోగదారుల చేతుల మీదుగా ఈ మేళాను ప్రారంభించామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆభరణాల ప్రియులకు ప్రపంచ స్థాయి ఆభరణాల షాపింగ్ అనుభూతిని ఆస్వాదించేలా, కేవలం 4.9% నుండి సహేతుకమైన వేల్యూ ఎడిషన్ తో %ఇఖ×ణ% హాల్మార్క్ చేయబడిన అద్భుతమైన చైన్లు, విస్తృత శ్రేణిలో మీకు అందుబాటులో ఉంటాయన్నారు. టైమ్స్ క్లాసిక్స్ నుండి సమకాలీన డిజైన్ల వరకు, సున్నితమైన సొగసైన గొలుసులు, ముఖ్యంగా రోజువారీ ధరించే చైన్లు, నల్లపూసలు ఈ మేళాలో ప్రదర్శించబడ తాయనీ ప్రతి ఆభరణం పరిపూర్ణంగా రూపొందించబడి, మలబార్ యొక్క అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆభరణాల ధరల విషయంలో పారదర్శకత మరియు సహేతుకత పాటించడంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రసిద్ధి చెందిందనీ ఫైయిర్ ప్రైస్ ప్రామిస్లో భాగంగా, కస్టమర్లు తమకు ఇష్టమైన ఆభరణాలను సహేతుకమైన మేకింగ్ ఛార్జీలతో కొనుగోలు చేయవచ్చని మలబార్ భరోసా ఇస్తుందనీ తెలిపారు.

అగ్నిప్రమాదం.. మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు

పలాస/మందస, జూన్ 14, మేజర్‌న్యూస్: కువైట్‌లో తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం మృతి చెందిన 49 మంది 45 మంది భారతీయులే.అత్యధికంగా 24 మంది కేరళ కార్మికులు శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ముగ్గురి సజీవ దహనం కువైట్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో మరణించిన 49 మందిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఉన్నట్టు తాజాగా బయటపడింది. ప్రాణాలు కోల్పోయిన 49 మందిలో 45 మంది భారతీయులే కాగా, వీరిలో అత్యధికంగా 24 మంది కేరళవారు ఉన్నారు. ఏడుగురు తమిళనాడు కార్మికులు. మరణించిన తెలుగువారు వీరే కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన వారిలో ముగ్గురు తెలుగు వారు ఉన్నట్టు ప్రకటించిన ఏపీ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్‌ఆర్‌టీ) వారి వివరాలను వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్రకు చెందిన తామాడ లోకనాథం (31), తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లికి చెందిన సత్యనారాయణ, అన్నవరప్పాడుకు చెందిన మీసాల ఈశ్వరుడు ఉన్నట్టు తెలిపింది. నేటి మధ్యాహ్నం నాటికి వీరి మృతదేహాలు ఢిల్లీకి చేరుకుంటాయని, అక్కడి నుంచి వారి స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేసినట్టు వివరించింది.

జెన్ కో అధికారులు
ఊరు విడిచి పొమ్మన్నారు
-ప్రత్యేన్యాయం చూపమన్నారు
-పిటిజీ తెగస్తుల ఆవేదన

పాడేరు, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అమాయక గిరిజనుల పిటిజీ గ్రామాన్నే ఖాళీ చేసే పరిస్థితి నేడు అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా లో ఏర్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది. జెన్ కో అధికారుల వేధింపులకు భరించలేక వారంతా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకోని వెళ్లి అనంతరం వంతల. ప్రభాస్ మీడియతో మాట్లాడుతూ....మాది అల్లూరి సీతారామరాజు జిల్లా, జికె వీధి మండలం, సీలేరు పంచాయతీ, పార్వతి నగర్ గ్రామానికి చెందిన పిటిజీ తెగకు చెందిన వారమని, మేమంతా గత 15 ఏళ్లుగా తాత్కాలికంగా ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకొని కాయ కష్టం, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, ఈ 15 ఏళ్లలో ఎప్పుడు ఎవరు కూడా వచ్చి ఈ స్థలం ఏ పి జెన్ కో కు చెందినదానో..? లేక మేము ఇంటి నిర్మాణం చేస్తున్న సమయంలో ఇక్కడ ఇల్లు కట్టకూడదని చెప్పలేదని, అన్యాక్రాంతంగా వున్నా పలంగా ఇప్పుడు వచ్చి పొమ్మంటే ఎక్కడికి వెళ్లాలని, రోజు రోజుకు వచ్చి వెంటనే ఖాళీ చేయాలనీ నోటీసులు పట్టుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాగా మేము ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకులం కాదని ప్రాజెక్ట్ వస్తే ఉపాధి ఉంటుందని, అయితే మాకు ఎక్కడో ఒక చోట ఇంటి స్థలం చూపి ఇంటి నిర్మాణం చేసి ఇస్తూ, ప్రాజెక్ట్ లో పిటిజీ తెగకు చెందిన మాకు ఉద్యోగ, ఉపాధి తో పాటు విద్య, వైద్యం, విద్యుత్ సౌకరం, రోడ్ సౌకర్యం, తాగు నీరు, జీవనానికి భూమి కల్పిస్తే మేమంతా ఖాళీ చేస్తామని ఈ సమస్యలు పరిస్కారం చేయాలనీ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అంద జేశామని అన్నారు. మా సమస్యకు పరిశీలిస్తమని అన్నారని అన్నారు. మా సమస్య సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలనీ కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రన్న సంక్షేమ పాలన
పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస/మందస, జూన్ 14, మేజర్‌న్యూస్: నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అయిదు సంక్షేమ పథకాలకు తెలుగుదేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకాలు చేయడం పట్ల పలాస ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అభినందించేందుకు శుక్రవారం జిల్లా నుండి వివిధ శాఖల అధికారులు, అనధికారులు, ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పోటెత్తారు. సందర్శకుల తాకిడితో కార్యాలయం కళకళలాడింది. ఈ సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అయిదు పథకాలకు చంద్రబాబు సంతకాలపై హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ, మాట తప్పను మడమ తిప్పను అని ప్రజలను వంచించిన జగన్ను, ఆయన పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేసారని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో దగా చేసారని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోపై వైకాపా నేతలు నోటికొచ్చినట్లు విమర్శించారని, కానీ చంద్రబాబు ఇచ్చిన హామీలకు కట్టుబడి అయిదు సంతకాలతో సంక్షేమానికి స్వాగతం పలికారని పేర్కొన్నారు. అవహేళన చేసిన వైసీపీ నేతలు దీనికేం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డిలా విడతల వారీగా పెన్షన్ పెంపుదల చేయడం లేదని, ఏప్రిల్ నెల నుంచే పెంచుతామన్న హామీ మేరకు జులై నెలలో బకాయిలతో పాటు ఏడు వేల రూపాయల పెన్షన్ ఇంటివద్దకే వచ్చి లబ్దిదారులకు అందజేస్తామన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మెగా డీఎస్సీ కి తొలి సంతకం చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికీ 16వేలమంది ఉద్యోగాల్లో కొలువు దీరనున్నారని వెల్లడించారు. అదేవిధంగా నైపుణ్య శిక్షణకు సంబంధించి ఆయన చేసిన సంతకం లక్షలాదిమందికి ఉపాధి చూపనుందని స్పష్టం చేసారు. ఇప్పటికే రాష్ట్ర ఆస్తులను

తనఖా పెట్టి వేలకోట్లు అప్పులు చేసిన జగన్మోహనరెడ్డి తాతల తండ్రుల ఆస్తుల హక్కు పత్రాలపై తన ముద్ర వేసుకుని ప్రజల ఆస్తులను దోచుకునేందుకు చేసిన సమగ్ర భూ యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) ను రద్దు చేస్తూ చేసిన చంద్రబాబు సంతకం ప్రజల హక్కులను కాపాడుతుందన్నారు. న్యాయవాదులు, ప్రజలు ఈ చట్టాన్ని వ్యతిరేకించినా జగన్ మొండిగా వ్యవహరించిన తీరుకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, ప్రజల హక్కులు కాపాడలేని వైసీపీకి ప్రతిపక్ష హోదాను కూడా కల్పించాలేదని పేర్కొన్నారు. ఇక చంద్రబాబు పేరు వినపడకూడదని అక్కసుతో చంద్రన్న ప్రవేశ పెట్టిన అన్నా కాంటీన్లను మూసివేసి జగన్ పేదల కడుపు కొట్టారని, చంద్రబాబు మానస పుత్రికల వంటి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించేందుకు చేసిన అయిదవ సంతకం రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చనుందన్నారు. వీటితో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. మహిళా పక్షపాతి అయిన చంద్రన్న పాలనలో మహిళారాజ్యం అవతరించబోతోందని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు తొలి ఐదు సంతకాలపై హర్షం
- లబ్ధిదారులకు తీపి తినిపించిన ఎమ్మెల్యే బండారు
- దేవరాపల్లిలో కూటమి శ్రేణులతో సంబరాలు

దేవరాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పింఛన్ రూ.4 వేలకు పెంచుతూ మూడో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సస్పై ఐదో సంతకం చేసి చరిత్ర తిరగరాశారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద శుక్రవారం సీఎం తొలి సంతకాలతో లబ్ది పొందనున్న ఐదుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారు తీపి తినిపించి కూటమి శ్రేణులతో సంబరాలు జరిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏకధాటిగా 5 పథకాలు అమలపై సంతకాలు చేయడం హర్షదాయకమన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మండలాల వారీగా సమీక్షలు నిర్వహించి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా జల జీవన్ మిషన్ పథకం అమలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. నా రాజకీయ చరిత్రలో ఇలాంటి తీర్పు ఎప్పుడూ చూడలేదని, దానికి అనుగుణంగా జాగ్రత్తగా పని చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలను ఆదేశించారన్నారు. గత పాలకులు ఒళ్ళు కొవ్వెక్కి విర్రవీగారు కాబట్టే ప్రజలు ఇలా తీర్పు ఇచ్చారని అన్నారు. మెగా డీఎస్సీ కోసం అర్హులైన యువత మంచిగా తర్ఫిద్ పొందాలన్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు కోసం అన్ని విధాల కృషి చేస్తానన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రాజెక్టులను దశలవారీగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ జడ్పిటిసి పోతల పాత్రు నాయుడు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సిలర్ ముర్రు ముత్యా లనాయుడు, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరభాన సూర్యనారాయణ, దేవరాపల్లి, కాశీపురం సర్పంచ్ లు సబ్బవరపు పెంటమ్మ, ఆదిరెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

19వ హైదరాబాద్‌లో ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా
హిందూమతం సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన అలేక్ స్వామి

పలాస/మందస, జూన్ 14, మేజర్‌న్యూస్: 19వ తేదిన హైదరాబాద్ లో జరిగే ద్వేషం,అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన అలేక్ స్వాము అన్నమయ్య కళాక్షేత్రం మరియు హిందూస్ ఫర్ ప్యూరాలిటీ అండ్ ఈక్వాలిటీ ఆధ్వర్యంలో సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్టు ప్రకటించిన శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి, ఖదిజ్ఞాసి యోధ రాఘవదాస్ఈ నెల19వ తేదిన హైదరాబాద్ లో జరుగనున్న ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం సమ్మేళనం, జైభారత్ పబ్లికేషన్స్ ప్రచురించిన 'అందరికీ శ్రీహరే అంతరాత్మ' పుస్తక ఆవిష్కరణకి సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను శుక్రవారం సాయంత్రం మందస మండలంలోని నరసింహాపురం గ్రామంలో అలేక్ స్వామి సాధు వల్లభానంద స్వామి %ఉ% నిజానంద స్వాములు, అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకరస్వామి, హెచ్ పి ఈ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ దాస్, జైభారత్ జాతీయ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి యోధ మల్లికావల్లభ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ గోల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ విజయశంకర స్వామి, హెచ్ పి ఈ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ శ్రీ రాఘవ దాస్ మాట్లాడుతూ ఎంతో విశాల భావన కలిగిన హిందూ మతాన్ని ఒక సంకుచిత చట్రంలో ఇరికించేందుకు కొన్ని మతోన్మాద సంస్థలు,వ్యక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. బహుళత్వం, ఏకత్వభావన హిందూమతానికి జీవనాడి అన్నారు. ఒక మహోన్నత చారిత్రక ఘట్టంగా నిలిచిపోయే ఈ సమ్మేళనంలో – విభిన్న హిందూ ప్రవంతులకు చెందిన ప్రతినిధులు, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు, సాధకులు, సాధువులు

ఎందరో పాల్గొంటున్నారని వెల్లడించారు. అనంతరం అలేక్ స్వామి సాధు వల్లభానంద స్వామి మాట్లాడుతూ సనాతనమని చెప్పే హిందూమతం – వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. జూన్ 19న హైదరాబాదు లో జరిగే సమ్మేళనంలో పాల్గొంటామని తెలిపారు. ఈసమావేశంలో జైభారత్ జాతీయ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి యోధ మల్లికావల్లభ, జైభారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి యోధ సత్యనారాయణ గోల, కె సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకం

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి షణ్ముఖరాజు అన్నారు. మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో శుక్రవారం ముదిలిబాబు విజయవాంకుసము తదితర రైతులు 10 ఎకరాల్లో వేసుకున్న, 20 నుంచి 30 రకాలు కలిగిన నవధాన్యాలు మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం

-జిల్లా డి పి ఎం పి షణ్ముఖరాజు వెల్లడి
-ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు అందజేత

చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రబంధకులు షణ్ముఖరాజు రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలోని రాజీలేని సూత్రాలలో ప్రథమమైన నవధాన్యాలను ప్రతి రైతు తమకున్న విస్తీర్ణంలో వేసుకోవడం వలన ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రంలోని సేవలను రైతులందరూ పూర్తి స్తాయిలో సద్వినియోగం చేసుకోవా లని, సకల జీవరాసులకు నష్టం కలిగించే ఏవిధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, సహజ సిద్ధంగా లభించే వనరులను ఉపయోగిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొళ్ళు అన్నపూర్ణ, ఎం అప్పలనాయుడు, మండల ఇన్చార్జి వి పోలినాయుడు, గౌరునాయుడు రైతులు సత్య నారాయణ, గౌరునాయుడు , పొలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి చెంతకు విమాన ప్రయాణమే లక్ష్యం

శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం ముఖ్య లక్ష్యం విమాన ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు శ్రీకాకుళం జిల్లా విమాన ప్రయాణికుల సంఘం ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేస్తుందని శ్రీకాకుళం జిల్లా విమాన ప్రయాణికుల సంఘం ప్రతినిధులు నటుకుల మోహన్, సురంగి మోహనరావు లు తెలియజేశారు . శుక్రవారం సాయంత్రం శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ నాణ్యమైన సేవలు సులభతరమైన ధరలకు వొచ్చే విధంగా తమ సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కు పౌర విమానయాన శాఖ మంత్రి గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంపిక చేయటం పట్ల మోడీని అభినందిస్తూ తీర్మానం చేశారు.కేంద్ర మంత్రి హోదాలో మొదటి సారిగా సొంత జిల్లా శ్రీకాకుళం వస్తున్న సందర్భంగా రామ్మోహన్ నాయుడు కు అఖండ స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నార .ఉత్తరాంధ్ర జిల్లాల కు కేంద్ర బిందువైన విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలో ప్రధాన నగరాలకు మరియు చారిత్రిక ఆలయాలకు విమాన సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా విశాఖ పట్నం నుండి వారణాశికు మరియు దుబాయ్ వంటి ప్రాంతాలకు విమాన

సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి తో మాట్లాడి ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్. నారాయణ రావు.శ్రీకాకుళం జిల్లా విమాన ప్రయాణికుల సంఘం ప్రతినిధులు పొన్నాడ రవికుమార్, బాడన దేవభూసనరావు.ఉరిటి శ్రీనివాసరావు.. ఎస్. జోగి నాయుడు.కొంక్యాన సుభాష్. బి. వరలక్ష్మి యస్. యస్.. ట్రావెల్స్ అధినేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఉల్లి ధరలు
సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి

పలాస/మందస, జూన్ 14, మేజర్‌న్యూస్: గత కొద్దిరోజులు పెరుగుతున్న ఉల్లి ధరలు.. కొనేముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఉల్లి సరఫరా తక్కువగా ఉండటమేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఉల్లిని ఉత్పత్తి చేసే అగ్రగామి రాష్ట్రమైన మహారాష్ట్రలో కరువు వంటి పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో లోటు ఉందని చెబుతున్నారు. దీంతో దేశంలో గత రెండు వారాలలో ఉల్లి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఉల్లిని నిల్వ చేసి.. ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని, అలా ధరలు పెరిగిన తర్వాత అమ్ముకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఉల్లిపాయల ధరల విషయానికి వస్తే.. రిటైల్ ధర సుమారు 25 శాతం, హోల్‌సేల్ ధర 15 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఉల్లి రిటైల్ ధరలు కిలో రూ. 20 ఉండగా.. హోల్‌సేల్ ధర క్వింటాల్‌కు రూ.1,581.97గా ఉంది. ప్రస్తుతంరిటైల్ ధరలు కిలోకు రూ. 40 నుంచి రూ. 50 మధ్య ఉంది. ఒక నెల క్రితం ఉల్లి కిలో ధర రూ.20 నుంచి రూ.30 వరకు ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. అయితే జూన్ 17న బక్రీద్ నేపథ్యంలో ఉల్లిపాయలకు దేశీయంగా భారీ డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు సెప్టెంబరు, అక్టోబరు వరకు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడంతో ఉల్లి కిలో రూ.50 నుంచి రూ.60 దాటవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, దేశంలోని ఉల్లిలో 42 శాతానికి పైగా ఉత్పత్తి చేసే మహారాష్ట్ర.. తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం తగ్గుదలని చవిచూసింది. మహారాష్ట్రలోని 27 జిల్లాలలో 20 నుంచి 45 శాతం వరకు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొన్నాయని గణంకాలు సూచిస్తున్నాయి.

పోలీస్ శాఖ ఎమ్మెల్యేకు అభినందనలు

పలాస/మందస, జూన్ 14, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ భారీ అధిక్యతతో శాసనసభ్యునిగా గెలుపొందిన గౌత శిరీష ఎమ్మెల్యే తొలిసారిగా మర్యాదపూర్వకంగా పోలీస్ శాఖ కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ తో మాట్లాడుతూ నియోజకవర్గంలో నేర నియంత్రణ, నగరంలో ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పలాస నియోజకవర్గం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా శాంతిభద్రతల పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మండలంలో వర్షం

డుంబ్రిగుడ, జూన్ 14, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పిడుగుల శబ్దాలతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన గిరిజనులు తెలుగు ప్రయాణంలో పలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఉక్కిరిబిక్కిరైనా గిరిజనులకు మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షానికి కొంత ఉపశమనం పొందారు. అయితే పిడుగుల శబ్దాలతో వర్షం కురవడంతో గిరిజనులు భయాందోళనకు గురయ్యారు. మండలంలో శుక్రవారం జరిగిన అరకు వారపు కూరగాయలు ,అటవీ ఉత్పత్తులు విక్రయించడానికి సంతలోకొచ్చిన గిరిజనులు పిడుగు శబ్దాలతో వర్షం కురవడంతో తిరుగు ప్రయాణంలో గిరిజనులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించారు.

పంచాయతీ కార్యదర్శిలందరూ
ప్రజలకు అందుబాటులో ఉండాలి
ఆదేశాలు జారీ చేసిన ఎంపీడీవో: పట్నాయక్

కే కోటపాడు, జూన్ 14, మేజర్‌న్యూస్: కోస్తా ఆంధ్రప్రదేశ్ లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నందువల్ల, తీసుకొనవలసిన ముందస్తు చర్యలుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్నాయక్ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ సహాయకులు తో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పట్నాయక్ మాట్లాడుతూ ఆయా గ్రామాలకు వెళ్లి, ప్రజలతో మమేకమై, త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

శివ్వాంలో వైద్యశిబిరం ఏర్పాటు
- తనిఖీలు నిర్వహించిన పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్
- గరుగుబిల్లి పి హెచ్ సి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహణ

గరుగుబిల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

స్కూల్ కిట్లు పంపిణీ

రేగిడి, జూన్ 14, మేజర్న్యూస్: మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఎంఇఓ లు ఎంవి ప్రసాదరావు, బొత్స ఎరకయ్యల ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ కిట్లు పంపిణీ చేశారు.రేగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కిట్ పాయింట్ నుండి వీటిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ప్రభుత్వం స్కూల్ కిట్లు అందిస్తుందని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఆర్ ఎంటిలు, ఎంఆర్సి సిబ్బంది, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లు పాల్గొన్నారు.

తొలకరి జల్లుల పలకరింపుతో పులకింత

వేసవి వేడి నుంచి జల్లులతో ఉపశమనం

పూసపాటి రేగ ,జూన్ 14, మేజర్న్యూస్: గత రెండు నెలలుగా భూతాపంతో అల్లాడుపోయిన ప్రజలకు వాతావరణం శాంతించి చిరుజల్లులు పలకరించడంతో ప్రజలు పులకించిపోయారు. శుక్రవారం మధ్యాహ్నం మేఘాలు చల్లబడి తొలకరి చిరుజల్లులు పడడంతో స్థానిక ప్రజలంతా వేసవి తాపం నుంచి పులకించినట్లు అయ్యింది. రెండు మాసాలుగా ప్రజలు వివిధ పనుల మీద బయటికి వెళ్లాలంటేనే వ్యాసము వేడిమిని తట్టుకోలేక భయపడి పోయేవారు. భూతాపం కూడా అధికంగా ఉండడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. తాజాగా పాఠశాలలో పున ప్రారంభం కావడంతో విద్యార్థులకు కాస్త ఉపశమను లభించినట్లు అయింది. వాతావరణ కూడా చల్లబడడంతో చిన్నారి నుంచి వృద్ధుల వరకు వేసవి తాపానికి భీతిల్లు పోగా. తాజాగా కురిసిన వర్షాలు వలన వేసవి తాపంతో భీతిల్లి పోయిన ప్రజలంతా చల్లని చిరుజల్లులతో స్వాంతన లభించిందంటూ ఊపిరి పీల్చుకున్నారు.

ఐటి మంత్రి నారా లోకేష్ ను కలసిన కలమట

కొత్తూరు, జూన్ 14, మేజర్న్యూస్: ఉండవెల్లి లోని తమ నివాసగృహంలో హెచ్ ఆర్ డి, ఐటి, మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు మాజీఎమ్మెల్యే కలమట వెంకటరమణ మర్యాద పూర్వకం కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ విషయాన్ని కలమట క్యాంపు కార్యాలయం వెల్లడించింది. ఎన్నికల తరువాత లోకేష్ తో కలమట కలవడం ప్రాధాన్యత సంతరించుకొంది.

కులం పేరుతో దూషించిన కేసులో క్షేత్ర స్థాయి దర్యాప్తు చేసిన డి ఎస్ పీ

లక్కవరపుకోట, జూన్ 14, మేజర్న్యూస్: మండలం లోని రేగ క గ్రామానికి చెందిన అశ వర్కర్ గొల్లదేవి పై ఇదే గ్రామానికి చెందిన బి సి సామజిక వర్గానికి చెందిన కొందరు యువకులు టీడీపీ పార్టీ గెల్చినట్లు ఫలితాలు వెలువడిన రోజున సచివాలయం లో విధులలో ఉండగా వైసీపీ పార్టీ కి చెందిన ఇద్దరు యువకులు వైసీపీ పార్టీ ఒడి పోవడం లో గొల్ల దేవి కూడా కారణం అని ఆమె టీడీపీ కి ఓటువేసింది అని ఆమె పై దాడి చేసి కులం పేరుతో దూషించారని ఎల్ కోట పోలీస్ స్టేషన్ రావాడ రమేష్ గనివాడ స్వామినాయుడు అనే యువకుల పై దాడి పిర్యాదు చేయడము తో పోలీస్ లు కేసు నమోదు చేయగా శుక్రవారం విజయనగరం డి ఎస్ పీ ఆర్ గోవింద రావు క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసేందుకు రేగ వెళ్లి అక్కడ సంఘటన జరిగిన చోట గ్రామము లో సాక్షులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు ఈ దర్యాప్తులో ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాది మాట తప్పనిప్ర భుత్వం

ప్రజాశ్రేయస్సే మా ప్రభుత్వ ధ్యేయం..

వంగర, జూన్ 14, మేజర్న్యూస్: ప్రజల శ్రేయస్సే మా ప్రభుత్వ ధ్యేయమని, మాట తప్పం, మడమ తిప్పని మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పనులు, చేయటమే ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని రాజాం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ బీసీసెల్ ఉపాధ్యక్షురాలు జి.పద్మ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చినహామీలలో ఐదింటిపై బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి రోజునే సంతకాలు చేసిన ఘనత మా నాయకుడి దన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలను స్వీకరించిన వెంటనే ఐదుకీలక అంశాలుమీద సైన్ చేశారన్నారు. ముందుగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయగా, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సతకం చేశారనీ, పెన్షన్లు రూ.4వేలకు పెంచుతూ మూడోసంతకం, అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై 4వ సంతకం చేయగా, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారని ఆమె వివరించారు. గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్ లోని తన ఛాంబర్లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలుచేసే విధంగా, అందరికీ ఉపయోగ పడే విధంగా చేసే ప్రభుత్వం మాదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె అన్నారు. ప్రజలు ఇచ్చిన హామీ లన్నీ నెరవేరుస్తారని ఆమె తెలిపారు.

ఐదు కీలక హామీలు అమలుపట్ల పాలవలస గౌరు హర్షం

బాడంగి, జూన్ 14, మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు మేరకు కీలకమైన ఐదు అంశాలు కు సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకాలు చేయడం పట్ల టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ, సామాజిక పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ నైపుణ్య శిక్షణ ,అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణకు సంబంధించిన ఫైల్ పై చంద్రబాబు నాయుడు తొలి సంతకాలు చేసి అమలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు నవ్యాంధ్ర ప్రగతికి ఈ సంతకం తొలి అడుగు అని చంద్రబాబు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఆయన కొనియాడారు నాలుగువ సరి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకు ఎస్ టి, ఎరుకుల, గిరిజన కులాలకు చెందిన వారందరూ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు.

ఎచ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా

- ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్.ఇ.ఆర్)

రణస్థలం, జూన్ 14, మేజర్న్యూస్: ఎచ్చెర నియోజకవర్గం ఎన్డీఏ నుంచి నుంచి విజయం సాధించిన శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం నడికుదుటి పాలెం లో ఎన్ ఈ ఆర్ క్యాంప్ కార్యాలయములో శుక్రవారం ఎన్డీఏ కూటమి బిజెపి, టిడిపి ,టిడిపి జనసేన నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్.ఈ.ఆర్) విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొని రాజకీయంగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డ ప్రజానాయకుడు నారా చంద్రబాబు నాయుడు . 14 సంవత్సరాల పరిపాలన అనుభవం ఉన్న నాయకుడు పై ఉన్న నమ్మకంతో ప్రజల అందించిన విజయం. ఈ విజయానికి పవన్ కళ్యాణ్ త్యాగము, నరేంద్ర మోడీ అండదండలతో మన ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రభుత్వం కొలువుతీరింది గత పాలకుల వైఫల్యాలతో ప్రజలు పడిన అష్టకష్టాలను చూసి చలించి 72 ఏళ్ల వయసులో మొక్కవాని దీక్షతో పనిచేసి ప్రజలకు నేనున్న అంటూ భరోసా కల్పించిన లెజెండర్ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మాటిచ్చిన విధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీలను నిలబెట్టుకుంటూ భద్రత భరోసా ఇచ్చేలా ఐదు ఫైలు పై సీఎం చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటూ సంతకాల చేయడం పట్ల మన ఎచ్చర్ల నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీపై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేయుటముతో విజినరీ లీడర్ అయిన చంద్రబాబుపై నిరుద్యోగ యువతీ యువకులు పెట్టు కొన్న నమ్మకం నిజమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ఫైల్ పై రెండో సంతకం చేయడం ద్వారా భూహక్కుదారులలో ధైర్యం కలిపించి వారి గుండెల మీద చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్రించేలా చేసినందుకు రైతుల తరఫునుంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. గడచిన ఏప్రిల్ నెల నుంచి పెంచిన పెన్షన్ అమలు చేయడమే కాక జూలై ఒకటో తేదీన వృద్ధులకు గత మూడు నెలలు పెంచిన పెన్షన్తో కలిపి మొత్తంగా ఏడు వేలు రూపాయలు ఇవ్వనున్నందుకు అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడబోతున్నామని అన్నారు. కాయ కష్టం చేసుకుని పేదోళ్లు కడుపు నింపే అన్న క్యాంటీన్లను పై సంతకం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటిన గొప్ప నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. యువతకు ఉపాధి కల్పించే ప్రక్రియలో భాగంగా స్కిల్ సెన్సస్ ఫైల్ పై సీఎం చంద్రబాబు నాయుడు సంతకం చేశారని తద్వారా ప్రతి ఒక్కరూ ఉపాధి పొంది తమ కాళ్లపై తమ సొంతంగా నిలబడి కుటుంబ భద్రతకు వీలు కల్పించడం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా తనను అభిమానించి ఎచ్చెర్ల నియోజకవర్గమునకు శాసనసభ్యులుగా ఎన్నుకున్న బిజెపి, టిడిపి, జనసేన నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు పత్రిక విలేకరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ఈ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రతి విషయంలో సేవలు అందించి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఉన్నత మైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి మీ అందరూ సహాయ సహకారాలు కావాలని తెలియజేసారు.

మెట్టవలస బీసీ హాస్టల్‌లో రాత్రి బస చేసిన కలిశెట్టి

రణస్థలం, జూన్ 14, మేజర్న్యూస్: ఎచ్చెర్ల నియోజవర్గం లావేరు మండలం మెట్టవలస బీసీ బాలుర వసతి గృహంలోలి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గురువారం రాత్రి బస చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే అత్యధిక ఓట్లతో విజయం సాధించి, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న తర్వాత, విజయవాడలో ఈ నెల 12న జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో నేరుగా అప్పలనాయుడు పాల్గొన్నారు. పిదప ఇదే రోజున నేరుగా విజయనగరం రూరల్ మండలం జొన్నలవలస గ్రామంలో చేపట్టిన రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం రణస్థలంలోని తన స్వగృహానికి చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా తాను చదువుకున్న మెట్టవలస గ్రామంలో గల బీసీ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసేందుకు ఆకస్మికంగా వెళ్లారు. వేసవి సెలవుల అనంతరం ఇదే రోజు స్కూళ్లను, హాస్టల్స్ ను తెరిచిన విషయం తెలిసిందే. అయితే విద్యార్థుల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీయ పరిశీలనలో తెలుసుకోవడానికి హాస్టల్లో బస చేస్తే బాగుంటుందని అప్పలనాయుడు నిర్ణయానికి వచ్చారు. తలచినదే తడువుగా అప్పలనాయుడు ఆకస్మికంగా రాత్రి 10:30 గంటల సమయంలో మెట్టవలస గ్రామంలోని బాలుర బీసీ హాస్టల్‌కు చేరుకున్నారు. అక్కడి వసతి గృహంలో వార్డెన్ ఇదే రోజున అమలు చేసిన మెనూ, హాస్టల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, నిద్రించేందుకు సౌకర్యాలు సరిగా ఉన్నాయా? లేదా? అనే తదితర వివరాలను అప్పలనాయుడు విద్యార్థుల్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు.

పిడుగు పడి ఒకరు మృతి ఇంకొకరి పరిస్థితి విషమం...

వంగర, జూన్14, మేజర్న్యూస్: పిడుగులు పడి మరణం,కుండ పోత వర్షం, ఉరుములు మెరుపులు,తదితర వాటితో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వంగర మండలంలోని మద్దివలస గ్రామానికి చెందిన వీరపిండి సీతారాం(33) పంటపొలాల్లో పిడుగు పాటుకు గురై అక్కడ కక్కడే మరణించగా, అదే గ్రామానికి చెందిన వెలగాడ వెంకట నాయుడు పిడుగు పాటుకు గురై చావు బతుకులమధ్య కొట్టు మిట్టాడుతున్నారు. అస్వస్థతకు గురైన వెంకటనాయుడును వంగర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి 108 వాహనం తో రాజాం హాస్పటల్ కు తరలించారు. పిడుగులు, ఉరుములు, గోటన్లు, కుండపోత వర్షాలుకు ప్రజలు భయ బ్రాంతులకు గురయ్యారు.ఒకపక్క ఎండ వేడిమి, మరో పక్క ఉక్క పోతతో కొన్నాళ్ళుగా సతమతమైన ప్రజలకు శుక్రవారం నాడు మధ్యాహ్నానికి ఒక్కసారిగా మేఘాలు ఒక్కసారి కమ్ముకొని పిడుగు, మెరుపులతో కుండపోతగా వర్షానికి తోడుగా ఉరములు మెరుపులు, తోడవడంతో ప్రజాజీవనం స్తంభించింది. పిడుగులు ఉరుములు మెరుపులకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఒక్కసారిగా కుండ పోత వర్షంకురవడంతో గ్రామాల్లో రోడ్లు, పంట పొలాలు నీటితో నిండిపోయాయి.

గ్రామాల్లో మురుగు కాల్వ ల్లో మురుగునీరు రోడ్లపైకి చేరింది. రానున్న ఖరీఫ్ వరి నారు మల్లు కోసం దుక్కులుకు దున్నేందుకు రైతులు సమాయత్తం మౌతున్నారు. ఇంతవరకూ సరియైన వర్షాలు లేక మండే ఎండలకు భూములు ఎండిపోయి ఉన్న సమయంలో ఈ రోజు భారీగా కురిసిన కుండపోత వర్షానికి రైతులుఆనందం వ్యక్తంచేస్తున్నారు. పిడుగు పాటుతో మరణించిన వీరపిండి సీతారాం బార్యపిల్లలు బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రమంత్రులకు శాఖలు కేటాయింపు...

వంగర, జూన్ 14, మేజర్న్యూస్: కూటమి ప్రభుత్వంలో మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాఖలు కేటా యించారు. సీఎం చంద్రబాబు నాయుడుకు సాధారణ పరిపాలన శాఖ, శాంతిభద్రతలు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణ, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీశాఖలను కేటాయించారు. మంత్రినారా లోకేష్ మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్(ఆర్టీజీ) ను, వంగలపూడి అనిత కు హెూంశాఖ, విపత్తు నిర్వహణశాఖ లను,మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖాలను, కొల్లు రవీంద్ర గనులు, జియాలజీ, ఎక్సైజ్, నాదెండ్ల మనోహర్ కు ఆహార, పౌరసర ఫరాలు శాఖలను కేటాయించారు. పొంగూరు నారాయణకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సత్యకుమార్ యాదవ్ కు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా, నిమ్మల రామానాయుడు కి జలవనరుల అభివృద్ధి, మంత్రి ఎన్? ఎండీ ఫరూక్ న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖలను,మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి దేవదాయ శాఖ, మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆర్థికం, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖలను కేటాయించారు. అదేవిధంగా మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ కు రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, కొలుసు పార్థసారథి కి గృహనిర్మాణం, సమాచార శాఖలను కేటాయించారు. రాష్ట్ర మంత్రిడోలా బాల వీరాంజనేయస్వామి కు సాంఘిక సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాలు ,మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విద్యుత్ శాఖను కేటాయించారు. కందుల దుర్గేష్‌కు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలు, గుమ్మడి సంధ్యారాణి కుమహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం వంటి శాఖలను కేటాయించారు.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి రోడ్లు, భవనాలు,మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖలు.

పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల టెన్త్ టాపర్ కు అభినందనలు

పాతపట్నం, జూన్ 14, మేజర్న్యూస్: పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ననపల వైకుంఠరావు అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు జాతీయ ఉత్త ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశెల్లి రామరాజు ఆధ్వర్యంలో, 2023-2024 విద్యా సంవత్సరంలో, పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన త్రినాథ్ పండి ని అభినందిస్తూ , నగద పురస్కారము మరియు జ్ఞాపక ట్రస్ట్ వారు బహూకరించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ తిరుమలరావు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ మాట్లాడుతూ- ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చని అన్నారు. పాతపట్నం మండల విద్యాశాఖాధికారి సి.ఎచ్ తిరుమలరావు విద్యార్థిని, ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తారకరామారావు, కోటి, మనీషా, అప్పారావు,అనిల్ తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి మోక్షం

సూర్య కథనానికి స్పందన

పూసపాటిరేగ, జూన్ 14, మేజర్న్యూస్: మండలంలోని కుమిలి పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ పనులకు శ్రీకారం చుట్టారు. గత కొన్ని రోజుల కిందట వర్షాలు పడడంతో కాలువల్లో ఉన్న అపరిశుభ్రత వ్యర్థాలు రహదారుల పైకి వచ్చి తిరిగి ఇళ్లల్లోకి చేరాయంటూ ప్రత్యేక కథనం రావడంతో అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి డోల రవికుమార్ పర్యవేక్షణలో స్థానిక పంచాయతీలో అన్ని వీధుల్లోనూ రహదారులకు ఇరువైపులా మూసుకుపోయిన జంగిల్స్ ను తొలగించడంతోపాటు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలతోపాటు డిస్పోజబుల్ గ్లాసులు, పాల్ సింగ్ కవర్లు వంటి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టారు. తాజాగా వర్షాలు కూడా కురవడంతో పేరు పోయిన చెత్త వ్యర్థాలను బయటకు తొలగించడం వలన పంచాయతీలో ఉన్న ప్రజలకు కొంతమేర ఉపశమనం లభించినట్లు అయింది. దీనితో ఆవాసాల్లో ఉన్న ప్రజలు పార్సిజం నిర్వహించడం వలన ఎటువంటి అంటూ రాగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు కిట్స్ పంపిణీచేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

రణస్థలం, జూన్ 14, మేజర్న్యూస్: ఎచ్చర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు రణస్థలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందించే స్టూడెంట్స్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుచున్న ప్రతీవిద్యార్థికి ఈకిట్లు అందేవిధంగా మండల విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అందించే ఈ కిట్లును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ త్రినాథరావు, రణస్థలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి రమణయ్య ఉపాధ్యాయులు కె బొజిరాజు, డి రాజశేఖర్ , శ్రీమతి బి మంజులా, సి ఆర్ ఎం టి, యు. శ్రీనివాస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి లో ఈదురు గాలితో కూడిన వర్షం

టెక్కలి, జూన్ 14, మేజర్న్యూస్: శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో చాలా రోజులు తరువాత ఈదురు గాలులుతో కూడిన వర్షం పడినది. ప్రజలు కొంత మేర సంతోషం వ్యక్తం చేసారు.అంతేకాకుండా ఎండ వేడి నుండి కొంత ఉపశమనం కలుగుతుంది అంతే కాకుండా నీటి ఎద్దడి నుంచి కొంత ఉపశమనం కలుగుతుంది అని అనందం వ్యక్తం చేసారు.అయితే టెక్కలి పట్టణం లో గల రోడ్డు ప్రక్కన చిన్న దుకాణాలు దారులు కొంత ఇబ్బంది కలిగినది.అంతేకాకుండా టెక్కలి విశాఖ పాల కేంద్రం వద్ద వున్న ఖాదర్ భాషా,మరియు త్రినాథ్ మెకానికల్ షాప్ దగ్గర ఉన్న చెట్టు కూలి వారి షాప్ పై పడి పోయినందు వలన రేకులు ఇరిగిపోయి వారి షాప్‌లు పాడైపోయినందు వలన వారికి కొంతమేర నష్టం వాటిల్లింది అని ఆ దూఖాన దారులు బాధపడుతున్నారు.టెక్కలి రేవతీపతి వీదిలో గల ఒక కరెంటు స్థాంబం విరిగి ప్రక్కన ఉన్న గోడ పై పడిపోయినది.అంతేకాకుండా టెక్కలి మండలం లో గల తొలుసూరుపల్లి లో చెట్లు విరిగి పదువులు శాలల పై పడి ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అలాగే చుట్టుప్రక్కల గ్రామాలలో కూడా ఇటువంటి ఇబ్బందులు జరిగినవి.

మంత్రి 'అచ్చెన్నాయుడుకి' శుభాకాంక్షలు

కోటబొమ్మాలి, జూన్ 14, మేజర్న్యూస్: "వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరుకి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నాల్ల ఆదినారాయణ (చిన్ని), కురుడు గ్రామానికి చెందిన టిఎన్టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి నర్సింగరావు తదితరులు విజయవాడలోని కరెన్సీ నగర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాజ్యాంగ స్ఫూర్తితో పాలన అందించాలి

బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయనకు భారత రాజ్యాంగ ప్రతిని అందజేసిన జె సి రాజు

బొబ్బిలి, జూన్ 14, :మేజర్న్యూస్: రాజ్యాంగ స్ఫూర్తి తో బొబ్బిలి నియోజక వర్గ ప్రజలకు సుపరిపాలన అందించాలని అఖండ మెజారిటీతో బొబ్బిలి శాసన సభ్యులుగా గెలుపొందిన బేబీ నాయనను ప్రముఖ సామాజిక సేవకులు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్,రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జె సి రాజు తనకుమారుడు డేవిడ్ జె విక్టర్ తో కలసి శాసన సభ్యులు బేబీనాయనకు కోటలో శుభాకాంక్షలు తెలియచేసారు. ఈసందర్భంగా పట్టు కండువాతో సత్కరించి లిభారత రాజ్యాంగ ప్రతినిలి అందించారు. రాజ్యాంగ బద్ధమైన పాలనతో విజయవంతులు కావాలని కోరారు. రాజ్యాంగ ప్రతిని కన్నులకు అద్దుకొని తన్మయత్వం చెందారు. ఆయన తాతగారు రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులని వారి పేరును రాజ్యాంగ ముసాయిదాలో చూచి మురిసి పోయారు. రాజ్యాంగ బద్ధ పాలన అందిస్తానని తెలియచేసారు. వీరితో పాటు మెట్టవలస సర్పంచ్ మాధవ, మాజీ సర్పంచ్ కెల్ల తవుడు వున్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో సుడోమోనోష్ పంపిణీ

బొబ్బిలి, జూన్ 14, మేజర్న్యూస్: బొబ్బిలి మండలం జగన్నాధపురం రైతు భరోసా కేంద్రాల్లో లొ సుడోమోనోస్ శుక్రవారం పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రం లో రైతులందరినీ కూర్చోబెట్టి విత్తనాలు వేసే ముందు విత్తన శుద్ధి సుడోమోనోస్ బీజామృతం తో కలిపి చేయమని దీనివల్ల విత్తనం నుంచి వచ్చే తెగుళ్లు నివారిస్తుందని మరియు నారు ఏపుగా బాగా పెరుగుతుందని వి ఏ ఏ సుస్మిత ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి శంకర్రావు. రైతులకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకునిపై కేసునమోద్దు

లక్కవరపుకోట, జూన్14, మేజర్న్యూస్: మండలం లోని కోన మసివానిపాలెం గ్రామానికి చెందిన దళిత యువతిని ఇదే గ్రామానికి చెందిన బి సి యువకుడు ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడు కొని ఇప్పుడు పెళ్ళికి నిరాకరించడము తో బాధిత యువతీ ఎల్ కోట పోలీస్ లను ఆశ్రయించడం తో ఎస్ ఐ గోపాలరావు కేసు నమోదు చేయగా డి ఎస్ పీ ఆర్ గోవింద రావు ఎస్ కోట సి ఐ ఉపేంద్ర కేసును శుక్రవారం ఎల్ కోట వచ్చి దర్యాప్తు చేసి వివరాలు సేకరించారు అమ్మాయి బంధువులను చుట్టు ప్రక్కలవాళ్ళను ఈ సందర్భంగా విచారించారు.

అంగన్వాడీ పిలుస్తోంది

సంతబొమ్మాళి, జూన్ 14, మేజర్న్యూస్: మండలంలో నౌపడ సెక్టార్ పరిధి నౌపడ, సీతానగరం అంగన్వాడీ కేంద్రాలు కోటబొమ్మాళి సిడిపిఒ సి హెచ్ హైమావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రెండు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు అంగన్వాడీ పిలుస్తోంది పేరుతో వారిని కేంద్రంలో చేర్పించుకొని విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషశ్రీ , అంగన్వాడీలు భారతి, జయ, సత్యవతి, పరమేశ్వరి, లక్ష్మీకాంతం, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

"పిఏసియస్"లకు పర్సన్ ఇంచార్జిల నియామకం

కొత్తూరు, జూన్ 14, మేజర్న్యూస్: రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి యన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది.రాష్టంలో వ్యవసాయ సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జ్ లు నియామకాలు జరుపనున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారం లోనికివచ్చిన తర్వాత వ్యవసాయ సహకార సంఘాల కు ఎన్నికలు నిర్వహించ కుండా సొసైటీ లకు త్రీమెన్ కమిటీ లు నియామకాలు జరిపింది.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పర్సన్ ఇంచార్జీలను నియామకం చేపట్టనున్నట్లు తెలిసింది. త్రీమెన్ కమిటీ నియామకాలలో అప్పటి వైసీపీ ప్రభుత్వం పార్టీ నాయకులను పాలకమండలలో నియమించింది. సహకార సంఘాలకు అప్పటి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా ప్రతీ ఆరు నెలలకొకసారి త్రీమెన్ కమిటీల కాలపరిమితి పెంచుతూ వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత సహకార సొసైటీ ల్లో పదవులు పొందిన వారు తమ నామినేటెడ్ పదవులకు రాజీనామా చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం పి ఏ సి యస్ లకు పర్సన్ ఇంచార్జ్ లను నియామకాలకు చర్యలు చేపట్టింది.ఐతే వైసీపీ ప్రభుత్వం వలే త్రీమెన్ కమిటీలను నియమిస్తుందా, లేదా పర్సన్ ఇంచార్జి లతో కొనసాగిస్తుందా అన్న విషయం వేచి చూడాల్సిందే.

ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి తాగు
నీరుతో పాటు రైతులకు విత్తనాలు అందించాలి..



పాతపట్నం, జూన్ 14, మేజర్న్యూస్: గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణ 2014 నాటి పాత పద్ధతులనే పాటించే విధంగా చర్యలు చేపడదాం. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు, ఎరువులు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ఆదేశించారు. అలాగే గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలన్నారు. అదే విధంగా వ్యవసాయ యాంత్రికరణను 2014 నాటి పద్ధతులనే అవలంబించేలా చర్యలు చేపడదామని తెలిపారు. పాతపట్నం నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికీ త్రాగు నీరు అందించాలని పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియ జేయడానికి వచ్చిన 5 మండలాల ఎంపీడీఓ లతో మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి త్రాగునీరు అలాగే రహదారుల సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు విత్తనాలు పంపిణి

సారవకోట, జూన్ 14, మేజర్న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం వాంద్రాయి పంచాయతీ లో రైతులకు నాన్యమైన వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో పంపిణి చేయడం.

చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి
పాలాభిషేకం చేసిన ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, జూన్14, మేజర్న్యూస్: లక్కవరపుకోట మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిన్న చంద్రబాబు నాయుడు గ పలు పైల్స్ పై తొలి ఐదు సంతకాలు చేసిన సందర్భంగా అలాగే ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన పది రోజుల్లోనే పలు హామీలను నెరవేర్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాలాభిశేకం చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి చూసిన ఎదురు చూపులకు ఫలితం దక్కిన శుభదినం 16,347 పోస్టులతో కూడిన మెగా డీఎస్సీ పై బాబు మొదటి సంతకం చేసారని ప్రజా వ్యతిరేక చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేసి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడిన చంద్రబాబు కాపాడారని ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా నెలకు పెన్షన్ 4000/- రూపాయలకు పెంచుతూ మూడో సంతకం చేసారనిరు నిరుపేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం పై నాలుగో సంతకం చేయడము ద్వారా పేదల ఆకలితీర్చే ప్రయత్నము ప్రారంభం అయ్యిందని నైపుణ్య గణనపై ఐదవ సంతకం చేసి యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు నడుం బిగించారని చంద్రబాబు నాయుడు ని కొనియాడారు అలాగే రాష్ట్రంలో నిరుద్యోగ యువత అధికంగా ఉన్నా గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వారిని తీవ్ర నిరాశకు గురి చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తొలి సంతకం మెగా డీఎస్సీపై చెయ్యడం ద్వారా నిరుద్యోలందరికీ చంద్రబాబు ఊరట ఇచ్చారని ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆమె వెల్లడించారు. భూ యజమానుల్లో భయాందోళన కలిగించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కొరకు రెండో సంతకం చేశారని దీని ద్వారా రైతులే కాకుండా వివిధ కేటగిరీలకు చెందిన భూయజమానులు అందరూ ఆనందపడుతున్నారన్నారు. వృద్ధాప్య వితంతువు దివ్యాంగుల సామాజిక పెన్షన్లను పెంచుతున్నట్లు ప్రకటిస్తూ ఆ దస్త్రంపై చంద్రబాబు మూడో సంతకం చేశారని దాని పట్ల చంద్రబాబు నాయుడు గారిని అవ్వాతాతలు ఇంటికి పెద్దకొడుకుల చూస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను టీడీపీ ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసింది వైసీపీ ప్రభుత్వం 2019లో ఎత్తి వేసింది తిరిగి పునః ప్రారంభిస్తూ నాలుగో సంతకం చేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలంటే వారు ఎమి చదువుకున్నారో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారు ఎంత మంది ఉన్నారో వివరాలు సేకరించి అందుకనుగుణంగా అడుగులు వేయాలన్న తలంపుతో చంద్రబాబు గారు ఐదో సంతకాన్ని స్కిల్ గణంక పైల్ పై పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, నియోజకవర్గ ఇంచార్జ్ అనకాపల్లి చెల్లయ్య,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు,మాజీ ఎంపీటీసీ మళ్ళ రామకృష్ణ,డోకుల అచ్చేం నాయుడు,ఉప సర్పంచ్ గుంటుపల్లి దేముడునాయుడు, సూర్యం,శివ,బంగారు నాయుడు,డెక్క దేముడు నాయుడు, హైటేక్ సురేష్, కూన సత్యం, గొంప దుర్గాఉమేష్, కృష్ణ, గొర్రిపోటు ప్రసాద్ మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ ను సక్రమ మార్గంలో నడిపించే బాధ్యత నూతన విద్యాశాఖ మంత్రి లోకేష్ పై ఉంద

అప్తా రాష్ట్ర అధ్యక్షులు గణపతి

బొబ్బిలి, జూన్ 14, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా 4 వ సారి ప్రమాణ స్వీకారం చేసిన గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి శ్రీ కె.పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మానవ వనరుల శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు కి ఎ. పి. ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్తా) రాష్ట్ర అధ్యక్షుడు ఎ. జీ. ఎస్. గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రకాష్ రావు గారు ఆప్తా సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు, రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థ లను చక్కదిద్దే సామర్థ్యం ఉన్న ఏకైక నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని అలాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం అని వారు కొనియాడారు. మెగా డీఎస్సీ ప్రకటించడం ద్వారా విద్యా రంగంలో సౌకర్యాలు పెంచుతూ యువత కు ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్ర బాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. నూతన విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సారథ్యంలో విద్యావ్యవస్థ ఇక సవ్య మార్గంలో నడుస్తాదని వారు విశ్వాసం వ్యక్తపరిచారు. గతంలో ప్రభుత్వ ఉత్తర్వులు 117 ద్వారా జరిగిన నష్టం హైస్కూలు లో కలిపిన 3,4,5 తరగతులను తిరిగి పాత పాఠశాలలకు తరలించి ప్రాథమిక పాఠశాలకు జీవం పోయాలని, గ్రామ స్థాయిలో విద్యా అవకాశంలు మెరుగు పరచాలని ,ఉన్నత పాఠశాల లో రెండు మీడియంలు అనగా తెలుగు మరియు ఇంగ్లీష్ ఏర్పాటు చేసి విద్యార్థి కీ నచ్చిన మీడియమ్ లో చేరే అవకాశం కల్పించాలి అని కె. ప్రకాష్ రావు కోరారు, రాష్ట్ర మానవ వనరుల శాఖా మాత్యులు గా శ్రీ లోకేష్ బాబు రాష్ట్రన్ని విద్యా రంగంలో అభివృద్ధి పదం లో నడిపిస్తారని వారు విశ్వాసం ప్రకటించారు .శ్రీ నారా లోకేష్ బాబు వీలైనంత త్వరగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పటు చేయాలని వారు కోరారు.

పారిశుద్ధ్యం పనులు క్రమం తప్పకుండా చేపట్టాలి

డిపిఓ శిరీషా రాణి

రావికమతం, జూన్ 14, మేజర్న్యూస్: ఈ వర్షాకాలంలో గ్రామాల్లో అంటువ్యాధులు, రోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణి ఆదేశించారు. మండలం లో కొత్తకోట, రావికమతం పంచాయతీలలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తకోట,రావికమతం పంచాయతీలలో ఉన్న సంపద తయారీ కేంద్రాలు వెంటనే వినియోగంలో కి తేవాలని సూచించారు త్రాగునీటి వనరులు క్లోరినేషన్ నిర్ణీత సమయాల్లో చేయాలని తెలిపారు. మురుగు నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న డ్రైన్ మూసుకుపోయి నీరంతా తమ ఇంటిలోకి వస్తుందని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొత్తకోట గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటరత్నం డీపీవో కు పిర్యాదు చేయడంతో వెళ్ళి పరిశీలించారు. తక్షణం డ్రైనేజీ పనులు చేపట్టాలని కార్యదర్శికి ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖా మంత్రిగా లోకేష్ నియామకం పట్ల
ఎంఈవో 1 అసోసియేషన్ హర్షం

పార్వతిపురం రూరల్, జూన్ 14, మేజర్న్యూస్: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి శాఖా మంత్రిగా నారా లోకేష్ నియామకం చాలా హర్షణీయమని మండల విద్యాశాఖ అధికారులు-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగం పట్ల అదేవిధంగా ఐటీ రంగం పట్ల లోకేష్ కు చక్కటి అవగాహన ఉందని, విద్యారంగం మరింత అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన నారా లోకేష్ ని విద్యారంగ సమస్యలపై కలిసి ప్రాతినిధ్యం చేసిన సందర్భాల్లో స్పందించారని గుర్తు చేశారు. త్వరలోనే ఎంఈవోల వృత్తి పరమైన సమస్యల పరిష్కారం కొరకు విద్యామంత్రిని కలిసి ప్రాతినిధ్యం చేస్తామని సామల పేర్కొన్నారు.

పింఛన్ పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు పునరుద్ధరణ

పలాస /మందస, జూన్ 14, మేజర్న్యూస్: పింఛన్ పథకానికి వైఎస్సార్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు. రూ. 3వేలు ఉన్న పెన్షన్ రూ.4వేలకు పెంపు. లివైఎస్సార్ పెన్షన్ కానుక ఎన్టీఆర్ భరోసాగా మార్పు వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం పేరును టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసాగా మార్చింది. 2014-19 మధ్య పెట్టిన పేరునే కొనసాగిం చనుంది. ఇకపై వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందనుంది. ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేస్తున్నందున జులై 1న రూ.7,000 ఇస్తుంది. దివ్యాంగులకు రూ.6వేలు అందనుంది. రాష్ట్రంలోని 65.39 లక్షల మంది పింఛన్దారులకు నగదు పెంపుతో నెలకు రూ.2,758 కోట్లు, ఏడాదికి రూ.33,099 కోట్లు ఖర్చవుతుందని అంచన.

మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షించుకోవచ్చు

ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని దుర్గ

వంగర, జూన్ 14, మేజర్న్యూస్: మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని వంగర సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని దుర్గ అన్నారు శుక్రవారం ఆమె మడ్డువలస అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని అలవాటు చేసుకోవాలని మొక్కలు నాటి నందు వలన పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని మొక్కలు నాటి నందు వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడతావని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మడ్డువలస అంగన్వాడీ కార్యకర్త షాహుకారి మీనా కుమారి జగన్నాథవలస అంగన్వాడీ కార్యకర్త మొగిలి తిరుమల కుమారి. బూరాడ కుమారి అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేగంకు సన్మానం

డుంబ్రిగుడ, జూన్ 14, మేజర్న్యూస్: అరకు నియోజకవర్గ నూతన శాసనసభ సభ్యునిగ ఎన్నికైన రేగం మత్స్య లింగంను స్థానిక మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కిముడుహరి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు ఆయనకు సాలువల కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు జి నాగేశ్వరరావు, వి వెంకటరావు,బోయి లచ్చు, ఎల్ అర్జున్, పి అశోక్, టి త్రినాద్ , ఎంపిటిసిలు తుంనాథ్, పరశురామ్, వంతుల త్రినాథ్ ,వార్డ్ మెంబర్లు తాంగుల మధు, రామరాజుగారు పాల్గొన్నారు.

బి.సి.జి. వ్యాక్సిన్ వేసుకొండి టీ.బీ.వ్యాధికి దూరంగా ఉండండి

పద్మనాభం, జూన్14, మేజర్న్యూస్: మండలంలో కృష్ణాపురం, పొట్నూరు గ్రామాలలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, భీమిలి టీ.బీ. యూనిట్ సిబ్బంది బి.సీ.జీ. వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ బి.సీ.జీ.వ్యాక్సిన్ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ వ్యాక్సిన్ టీ.బీ.వ్యాధిని శాశ్వతంగా నివారిస్తుందని ఆయన అన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారు ,పొగాకు అలవాటు ఉన్న వారు తదితరులు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసికొని టీ.బీ.వ్యాధి రహిత సమాజం ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుంకర అచ్చంనాయుడు, అన్నమయ్య, సుంకర పైడినాయుడు, పాల్గొన్నారు.

జనసేన, టిడిపి శ్రేణులు చొరవతో బాగు బాగు

మాడుగుల, జూన్14, మేజర్న్యూస్: మాడుగుల 12వ వార్డు, 13వ వార్డుకి సంబందించిన పంచాయతీ చేతి బోరు సుమారు 3 నెలలు నుండి పనిచేయడం లేదని వార్డుకి సంబందించిన ప్రజలు జనసేన, టీడీపీ వారికీ తెలియజేశారు. వెంటనే స్పందించిన వారు జనసేన నాయకుడు రొబ్బ మహేష్ ఆధ్వర్యంలో బోరు రిపేర్ చేయించడం జరిగింది. దీంతో వార్డు ప్రజలు వారిని అభినందించారు.

చేయి చేయి కలుపుదాం సత్తిబాబు
అండగా నిలుద్దాం - కేపీ అగ్రహారం యువకులు

బుచ్చయ్యపేట, జూన్ 14, మేజర్న్యూస్: మండలంలో కేపీ అగ్రహారం గ్రామానికి చెందిన జామి సత్తిబాబు అనే వ్యక్తి అనారోగ్యంతో గత నెల రోజుల గా గాజువాక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అక్కడ ఆసుపత్రిలో వారికి డబ్బులు కట్టే సోమతి లేక అక్కడ నుంచి కేజీహెచ్ ఆస్పత్రిలో చేరారు. అక్కడ కూడా వారికి చేతు ఖర్చులు నిమిత్తం కనీసం డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలో కొంతమంది కుర్రవాళ్ళు మరియు చుట్టుపక్కల గ్రామాల వారి తోటి స్నేహితుల సాయంతో 35 వేల రూపాయలు స్వీకరించి సత్తిబాబు భార్యకు శుక్రవారం అందజేశారు. ప్రస్తుతం వారి కేజీహెచ్ లో వైద్యం పొందుతున్నారు. అదేవిధంగా ఇకపైన ఎవరైనా ఆర్థిక సాయం చేస్తే దేవర బులీ నాయుడు 9640644622, గోపిశెట్టి నాగార్జున 9000334600, తూరుబిల్లి శ్రీను 9985008868, సుంకర శ్రీను 9676143693 నా నెంబర్లకు ఫోన్ పే చేస్తారని పత్రికా ముఖంగా తెలిపారు. తద్వారా వచ్చిన డబ్బులను మళ్లీ వారి కుటుంబానికి అందజేస్తామని తెలిపారు.

గొలుగొండలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం

గొలుగొండ, జూన్ 14, మేజర్న్యూస్: గొలుగొండ మండలంలో శుక్రవారం సాయంత్రం ఉరుపులు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతోంది. గొలుగొండ ఏపీ గురుకుల పాఠశాల సమీపంలో తాటి చెట్లపై ఉరుపులు పడటంతో చెట్లు కాలిపోయాయి. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ప్రజలు ఒకింత సేదతీరారు. ఈ వర్షంతో ఖరీఫ్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొమ్మిక పంచాయతీలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

ఈ నెల 19న మండల సర్వసభ్య సమావేశం

గొలుగొండ, జూన్ 14, మేజర్న్యూస్: ఈ నెల 19న మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రత్నకుమారి తెలిపారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమౌతుందన్నారు. కావున ఈ సమావేశంకు సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

కామధేనుడు అమ్మవారిని దర్శించుకున్న చింతకాయల పద్మావతి

మాకవరపాలెం, జూన్ 14, మేజర్న్యూస్: మాజీ మంత్రి, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి శుక్రవారం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామంలో పర్యటించారు. ముందుగా ఆమె గ్రామంలో గల శ్రీకామధేవుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విఆర్వోల సంఘం

మెలియాపుట్టి, జూన్ 14, మేజర్న్యూస్: పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావును శుక్రవారం మధ్యాహ్నం మెలియాపుట్టి మండలానికి చెందిన విలేజ్ రెవెన్యూ అధికారుల సంఘం సభ్యులు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీఆర్వోల సంఘం తరపున ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు వారు పుష్పగుచ్చం అందించి శుభాభినందనలు తెలిపారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గోవిందరావు వీఆర్వోలతో అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు లక్ష్మణరావు, కైలాసరావు, శామ్యూల్, పలువురు రెవెన్యూ అధికారులు ఉన్నారు.